VISALAANDHRA Phone 6378 ఉదయం * Regd. No. H. 205

విశాలాంధ్ర

70661

సంపుటి 17, సంచిక 119 | విజయవాడ 8-8-1967 మంగళవారం [6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

100%
టెరిలిన్
సూటింగులకు,
షర్టింగులకు
లక్ష్మి జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ

ప్రభుత్వ 'దివాళా' కోరు విధానాల దుష్ఫలితం

ఉద్యోగుల జీతాలు మినహా రాష్ట్రప్రభుత్వంచే చెల్లింపుల నిలుపుదల

బ్యాంకులకు: ట్రెజరీలకు ఉత్తర్వు లందినట్లు వార్త

హైదరాబాద్, ఆగస్టు 7

ప్రభుత్వోద్యోగుల వేతనాలను మినహాయిస్తే ప్రభుత్వనిధులనుండి చెల్లించవలసిన ఏ మొత్తాలనైనాసరే తాత్కాలికంగా నిలిపివేయవలసిందంటూ బ్యాంకులకు, ట్రెజరీలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ చెల్లింపుల నిలుపుదల అగస్టు 15 వరకు అమలులోవుంటుందని, పరిస్థితులు అనుకూలిస్తే ఈ ఆంక్షను త్వరలోనే తొలగించాలని ప్రభుత్వం అనుకొంటున్నదట.

చెల్లింపుల నిలుపుదల ఉత్తర్వులను జిల్లా ట్రెజరీలకు, జిల్లా అధికారులకు టెలిగ్రాముల ద్వారా పంపినట్లు తెలుస్తున్నది.

ఈ వార్త నిజానిజాలను తెల్పవలసిందిగా పి. టి. ఐ విలేకరి రాష్ట్ర ఆర్థికశాఖ అధికారులను కోరగా, 'మేము ఈ వార్తను ధృవీకరించం - నిరాకరించం'- అని చెప్పారు

ఖమ్మం నుండి వచ్చిన సమాచారం ప్రకారం, ట్రెజరీలు, బ్యాంకులు, ప్రభుత్వోద్యోగుల వేతనాలను మినహా మిగతా చెల్లింపుల నన్నింటినీ నిలిపివేసినట్లు తెలియవచ్చింది

రాష్ట్ర ప్రభుత్వ 'ఆర్థిక దుస్థితి' ఫలితంగా ఈ చర్యలు గైకొనబడినట్లు తెలుస్తున్నది

కాస్ట్రో హత్యకు సి. ఐ. ఎ. కుట్ర

హవానా, ఆగస్టు 7

క్యూబా ప్రధాని ఫైడెల్ కాస్ట్రోను, ఇతర క్యూబా నాయకులను హతమార్చేందుకు అమెరికా విప్లవ ప్రతీఘాతకులను క్యూబా భూభాగంపై దింపిందని క్యూబా ప్రభుత్వం వెల్లడించింది.

అమెరికా గూఢచారి సంస్థకు చెందిన వీళ్ళను క్యూబన్లు జూలై 19న పట్టుకున్నారని, వారివద్ద మారణసామగ్రితో సహా కొన్ని ఆయుధాలు, బులెట్లు దొరికాయని ప్రభుత్వ ప్రకటనలో తెల్పారు.

దక్షిణ అమెరికా దేశాల సంఘీభావ సంస్థ సర్వసభ్య సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధుల ఎదుట పట్టుబడిన అమెరికా గూఢచారులను ప్రవేశపెట్టారు. ఆ గూఢచారులు, ఆ సమావేశానికి హాజరైన పత్రికా ప్రతినిధులతో తాము అమెరికా గూఢచారిశాఖద్వారా శిక్షణ పొందామని, ఆ సంస్థనుండి పెద్దమొత్తాల్లో వేతనాలను తీసుకొన్నామని చెప్పారు

హవానా, తదితర నగరాలలో విప్లవ విద్రోహాలను చేసి, కాస్ట్రో తదితర విప్లవ నాయకులనుహత్యచేసి, ప్రజలలోభీతావహం కల్పించటం అమెరికా లక్ష్యం అని ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికా ఏజెంట్లవద్ద పట్టుబడిన రెండు రేడియో సెట్లను [illegible] కూడా క్యూబా అధికారులు ప్రదర్శించారు.

మియామిలో కాస్ట్రో వ్యతిరేకుల [illegible] నాయకులొకరు మాట్లాడుతూ పట్టుబడిన వ్యక్తులు తమసంస్థకు చెందినవారేనని, వారిని క్యూబాకెళ్ళి అక్కడవున్న 'దేశభక్తుల'తో కలసి కాస్ట్రోకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటాన్ని ప్రారంభించేందుకు పంపించామని, వారు క్యూబాకువెళ్ళి [illegible] వారాలైందని అన్నారు.

బీహార్ కరువు నిధికి స్టేట్ బ్యాంకు ఉద్యోగుల విరాళం

హైదరాబాద్, ఆగస్టు 7

హైదరాబాద్‌లోని స్టేట్ బ్యాంకు ఉద్యోగులు, బీహార్ కరువుబారిన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల నిమిత్తం రు 23,500 లను విరాళంగా పంపారు.

ఈమొత్తానికి [illegible] చెక్కును ప్రదేశ్ స్టేట్‌బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఈశ్వరరావు బీహార్ ముఖ్యమంత్రి శ్రీ ఎం. పి. సిన్హాకు పంపారు

4వ ప్రణాళిక వేతనాల అమలుకై లెక్చరర్ల డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 7

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ సిఫారసుచేసిన 4వ ప్రణాళిక వేతనాలను కళాశాలలలోని లెక్చరర్లకు కూడ అమలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కళాశాలల లెక్చరర్ల అసోసియేషన్ తీర్మానించింది.

అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిన్న యిక్కడ కాకరపర్తి భావనారాయణ కళాశాలలో మాణిక్యాలరావు అధ్యక్షతన జరిగింది.

[illegible] సీనియర్ వేతనాలను కూడ అనుభవరదాలని ఆ తీర్మానంలో కోరారు.

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు 2081 లో ఉన్న 5 సంవత్సరాల సర్వీసు ఉండాలనే నిబంధనను తొలగించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు.

అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా శ్రీ కాజ వెంకటరెడ్డిని, ఉపాధ్యక్షులుగా శ్రీ జె. రామచంద్రరావును, కార్యదర్శి కోశాధికారిగా శ్రీ వి. వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు.

చరిత్రలో ఉండిపోయే దాడిగా ప్రసిద్ధి వహించిన [illegible]

నీగ్రో నాయకుని అభిభాషణ

న్యూయార్కు, ఆగస్టు 7

'చరిత్రలో ప్రముఖ [illegible] కాస్ట్రో' అని నీగ్రోల సభలో నీగ్రో నాయకుడు, న్యాయవాది బ్రౌన్ మాట్లాడుతూ అన్నారు.

[illegible] నీగ్రోలను [illegible] బ్రౌన్‌పై కాస్ట్రో ప్రభుత్వం [illegible] ప్రజాస్వామిక [illegible] బ్రౌన్ ఇప్పుడు బెయిల్‌పై వున్నారు.

[illegible] శ్వేత జాతీయులు [illegible] వ్యతిరేకంగా నీగ్రోలు [illegible] కావాలని ఆయన అన్నారు.

నీగ్రోలను తుదముట్టించే కుట్రలో భాగమే వియత్నాం యుద్ధమని ఆయన అన్నారు. వియత్నాం పోరాటంలో అమెరికా పక్షాన మరణించిన వారిలో 30 శాతం మంది నీగ్రోలేనని ఆయన పేర్కొన్నారు

[illegible] అమెరికా యుద్ధాన్ని [illegible] బ్రౌన్ అన్నారు.

[illegible] జూలై 17 నుండి నీగ్రోలు [illegible] నీగ్రోలకు వ్యతిరేకంగా [illegible] అని ఆయన అన్నారు.

ఆ 17 నుండి నీగ్రోల [illegible] నీగ్రోలంతా [illegible] ఆయన [illegible].

[illegible]

కేరళ ఎం. పి. లపై పోలీసుల దౌష్ట్యం

దర్యాప్తుకు చావన్ నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

జూలై 29, 30 తేదీలలో కేరళ పార్లమెంటు సభ్యులు ప్రధాని నివాస భవనం ఎదుట ప్రదర్శన జరిపినపుడు పోలీసులు ప్రదర్శకులపట్ల దురుసుగా వ్యవహరించడంపై విచారణ జరపాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్‌ను కేంద్ర మంత్రి శ్రీ చావన్ నేడు లోక్‌సభలో త్రోసిపుచ్చారు.

పోలీసుల వైఖరిని శ్రీ చావన్ పూర్తిగా సమర్థిస్తూ, ప్రధాని ఇంటి ఎదుట కేరళ

(మిగతా 5వ పేజీలో)

గాడ్కర్ కమిషన్ సిఫారసులపై త్వరలో నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

గజేంద్ర గాడ్కర్ కమిషన్ డి. ఎ. సమస్యపై చేసిన సిఫారసులపై త్వరలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయగలదని హోంశాఖ మంత్రి శ్రీ చవాన్ ఈరోజు చెప్పారు. ఈ సమస్య ఇంకా పరిశీలనలో వున్నదని ఆయన [illegible] ఉద్యోగుల [illegible] సభలో మాట్లాడుతూ అన్నారు.

డా॥ ధర్మతేజ లేఖపై రాజ్యసభలో గందరగోళం

న్యూఢిల్లీ ఆగస్టు 7

అమెరికా పారిపోయిన డా॥ ధర్మతేజ డా॥ రామమనోహర్‌లోహియాకు వ్రాసిన లేఖ వ్యవహారంపై ఈరోజు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో గందరగోళం జరిగింది. ప్రభుత్వ ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు కేకలు వేసుకున్నారు.

డా॥ తేజ, శ్రీ రామమనోహర లోహియాకు లేఖ [illegible] ప్రభుత్వం ప్రయివేటుగా జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను [illegible] రవాణా మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు చెప్పారు.

ఏకారణం చేతనైనా ఎన్నికల [illegible] యంలో భారత దేశంలో వుండవద్దని విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. యన్. కౌల్ డా. ధర్మతేజకు చెప్పలేదని ఆయన అన్నారు.

ఏప్రిల్ 16 న ఒక ప్రధానికి డా. తేజ ఒక లేఖ వ్రాశారని, తిరిగి ఆయన జవాబు వ్రాశారని ఆయన అన్నారు.

గత సంవత్సరం జూన్‌లో డా॥ తేజ భారతదేశంలో వున్నప్పుడు, ఆయనను భారత ప్రభుత్వం అరెస్టు చెయ్యలేకపోయిందని, ఒక వార్తాపత్రికలో 10 లక్షల రూపాయల విలువచేసే వాటాలు కొనవలసిందిగా ప్రధాన మంత్రి తనను కోరిందని డా॥ తేజ వ్రాసిన లేఖలోని అంశాలను రాజ్‌నారాయణ వెల్లడించడంతో కాంగ్రెస్‌సభ్యులు నిరసన తెలియచేయగా ఈ గందరగోళం బయలుదేరింది.

ప్రశ్నోత్తరాల సమయం ముగియడానికి ముందు శ్రీ రాజ్‌నారాయణ్ ఒక అనుబంధ ప్రశ్నవేస్తూ వెల్లడించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మోహన్‌ధరియా మాట్లాడుతూ సభ్యుడు చేసిన ఆరోపణలను సభా కార్యక్రమం నుండి తొలగించాలని [illegible] చేశారు. మరో యస్.యస్.పి. సభ్యుడు, శ్రీ మురహరి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీస్తూ తిరిగి రాజ్‌నారాయణ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు

పాయింటు ఆఫ్ ఆర్డర్ లేవదీస్తూ డా॥ తేజను భారత దేశానికి తీసుకురావడానికి చేసే ప్రయత్నాలలో ఆయనను యస్. యస్. పి. సభ్యులు రక్షిస్తున్నారని కాంగ్రెస్ సభ్యుడు అక్బర్ అలీ అన్నారు.

అప్పటికి 12 గంటలు కావడంతో, ప్రశ్నోత్తరాల సమయం ముగిసిందని, ఎజెండాలోని తర్వాత అంశం తీసుకోవాలని సభ అధ్యక్షులు శ్రీ వి. వి. గిరి తెలిపారు.

తర్వాత అంశం తీసుకోబోయేముందు కేంద్ర ఆహార మంత్రి జగ్జీవన్‌రామ్ సభా అధ్యక్షునికి ఒక విజ్ఞప్తిచేస్తూ పై ఆరోపణలకు ప్రధాన మంత్రి సమాధానం చెప్పడం భావ్యం అని అన్నారు. ఆయన్ను [illegible] బలపరిచారు.

[illegible] ప్రతిపక్ష సభ్యులు [illegible] వ్యతిరేకత [illegible] ప్రధాని [illegible] కోరారు.

"[illegible] ప్రశ్నోత్తరాల సమయంలో [illegible]" అంటూ సభాధ్యక్షులు తర్వాత అంశానికి వెళ్ళారు.

న్యూయార్క్‌లో డాక్టర్ల, నర్సుల ప్రదర్శన

వియత్నాంలో అమెరికా కొనసాగిస్తున్న దురాక్రమణ యుద్ధానికి నిరసన

న్యూయార్క్, ఆగస్టు 7

వియత్నాం విూభాగంపై అమెరికన్ సామ్రాజ్యవాద ప్రభుత్వం జరుపుతున్న దురాక్రమణ యుద్ధానికి నిరసన తెలుపుతూ అనేక మంది డాక్టర్లు నర్సులూ నిన్న ఒక పెద్ద ప్రదర్శన జరిపారు. ప్రదర్శన కొలంబస్‌సర్కిల్ నుండి బయలుదేరింది

[illegible] 18 [illegible]

"[illegible]" అని ప్రదర్శకులు [illegible].

"[illegible]" [illegible] అని ప్రదర్శన [illegible].

ఇందిరా గాంధీతో బెంగాల్ ముఖ్యమంత్రి సంభాషణలు

రాష్ట్ర ఆహార పరిస్థితి గురించి

న్యూఢిల్లీ, ఆగస్టు 7

[illegible] బెంగాల్ ఆహార మంత్రి [illegible] కలుసుకున్నారు.

బెంగాల్ ముఖ్యమంత్రి [illegible] ఆహార మంత్రి శ్రీ జగ్జీవన్‌రామును [illegible] 15 వేల టన్నుల [illegible] ఆహార మంత్రి [illegible] చెప్పారని శ్రీ ముఖర్జీ తెలిపారు.

కేంద్రం [illegible] ఆహార [illegible] అత్యధిక భాగం వుంటుందని చెప్పారు.

[illegible]

[illegible]

ప్రాంతీయ భాషల్లో విద్యాభ్యాసం

కేంద్ర మంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 7

విద్యాబోధనను ప్రాంతీయ భాషలలో జరిపేపని వచ్చే అయిదేండ్లలో పూర్తిగావాలన్న కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ప్రతిపాదనను మంత్రివర్గం ఈరోజు సమావేశంలో ఆమోదించింది.

భాషా విషయమై విద్యాశాఖ రూపొందించిన తీర్మానాన్ని మంత్రివర్గం ఈ రోజు పరిశీలించింది.

వైద్య, ఇంజనీరింగ్ శాస్త్రాలను కూడా ప్రాంతీయ భాషల్లో బోధించడానికి ఈ ఐదు సంవత్సరాల్లో చర్యలు తీసుకోబడతాయి.

మంత్రివర్గ చర్చల ఫలితంగా విద్యాశాఖ రూపొందించిన తీర్మానానికి పలు సవరణలు చేయవలసి వచ్చింది. మంత్రివర్గ సవరణలతో తీర్మానం తుది రూపం ఆగస్టు 12 నాటికి పూర్తవుతుంది.

పత్రికారంగంపై గుత్త పెట్టుబడుల దుష్ప్రభావం

మొత్తం పత్రికల సర్క్యులేషన్‌లో 74 శాతం గొలుసు పత్రికల కున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 7

చిన్న, మధ్యతరగతి పత్రికలపట్ల ప్రభుత్వం మాటల్లో ప్రేమానురాగాన్ని ఎంత ఒలకబోస్తున్నా ఆచరణలో వాటికి సహాయపడక పోవటంతో 1966 లో కూడా గుత్తపత్రికల సంఖ్య పెరిగింది సంఖ్య కంటే వాటి సర్క్యులేషన్ బాగా పెరిగింది.

వార్తాపత్రికల రిజిస్ట్రార్ తయారు చేసిన నివేదికనుబట్టి గొలుసుపత్రికల సర్క్యులేషన్ 1965లో 43.40 లక్షలు కాగా 1966 లో 46.51 లక్షలకు పెరిగింది. 1966లో దేశంలోని మొత్తం పత్రికల సర్క్యులేషన్‌లో గొలుసుపత్రికల సర్క్యులేషన్ 73.6 శాతం అని ఈ నివేదిక తెలిపింది.

రిజిస్ట్రార్ రూపొందించిన నివేదికను సమాచార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా

(మిగతా 5వ పేజీలో)

ఇందిరా గాంధికి టిటో సందేశం

న్యూఢిల్లీ ఆగస్టు 7

ఢిల్లీలోని యుగోస్లావియా రాయబారి ఈరోజు భారత ప్రధాని ఇందిరా గాంధిని కలుసుకొని తమ దేశాధ్యక్షుడు టిటో పంపిన సందేశాన్ని అందచేశారు.

హోటల్ పరిశ్రమలో సైతం అమెరికా భాగస్వామ్యం

హిల్టన్స్ కంపెనీ హోటల్స్‌తో ఒప్పందం రద్దుచేయాలని రాజ్యసభ సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 7

హిల్టన్‌హోటల్స్ భాగస్వామ్యంతో బొంబాయిలో ఒక హోటల్ నిర్మించడానికి భారత ప్రభుత్వం అనుమతించిన విషయంపై నేడు రాజ్యసభలో పలువురు తీవ్ర విమర్శలు చేశారు.

ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దుచేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు.

భారత ప్రభుత్వ ప్రతిపాదనపై ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎ. డి. మణి చర్చను ప్రారంభిస్తూ విదేశీ [illegible] భాగస్వామ్యానికి అనుమతి లేకపోయినా [illegible] అయితే ఒప్పందంలోని షరతులు కొంతవరకు వుండేటట్లు చూడాలని అన్నారు. మొత్తం హోటల్‌కు 3.25 కోట్లు కావలసి వుంటుందని, ఇందులోని 75 లక్షల విదేశీమారకంలో హిల్టన్స్ హోటల్స్ 30 లక్షల రూపాయల వాటా ధనం క్రింద పెడుతున్నదని, దీని ప్రకారం హోటల్ అజమాయిషీ పూర్తిగా హిల్టన్స్‌హోటల్‌కే వుంటుందని అన్నారు. ప్రతి సంవత్సరం 11 లక్షల రూపాయలు విదేశీమారకం వస్తుందన్న అంచనా సందేహాస్పదం అని ఆయన అన్నారు.

ఈ పథకంలో వాటాధనం పెట్టవలసిందిగా [illegible] ప్రభుత్వం కోరాలని ఆయన అన్నారు.

"ఇది జరగకపోతే భారతదేశంలో అమెరికాకు ఒక దీవి ఏర్పాటుచేయడానికి మనం ప్రయత్నించినట్లేనని" ఆయన అన్నారు.

ఇంత [illegible] అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శ్రీరామిరెడ్డి [illegible] ప్రభుత్వ రంగ [illegible] జరిపించాలని అన్నారు.

[illegible] హోటళ్ళ [illegible] భాగస్వామ్యంలో [illegible] అవసరం లేదని అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు [illegible] హోటల్ [illegible] సాంకేతిక [illegible] హోటళ్ళకు అవసరం లేదని ఆయన అన్నారు.

మంత్రి సమాధానం

[illegible] అన్నారు.

ఎలక్ట్రానిక్స్ అభివృద్ధి ఆవశ్యకత

హైదరాబాద్ సదస్సులో శ్రీ భగవంతం ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 7

ఎలక్ట్రానిక్ రంగంలో ప్రత్యేకమైన పురోగతి సాధించిన భారత సైన్యం యింకా పాత వార్తా ప్రసార యంత్రాలనే వాడుతున్నదని రక్షణమంత్రి శాస్త్రీయ సలహాదారు డా॥ యస్. భగవంతం నేడిక్కడ అన్నారు.

రక్షణ ఎలక్ట్రానిక్స్‌పై జరుగుతున్న సదస్సును ప్రారంభోత్సవం చేస్తూ, ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

సరిహద్దుల్లో పోరాడుతున్న మన సైనిక బలగాలకు పూర్తి సమాచారం యివ్వాలని దేశంలోని [illegible] ప్రవీణులకు విజ్ఞప్తి చేశారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"నేను యిలా మాట్లాడుతున్నా, నేను నా జీవితాన్ని మొత్తం విజ్ఞాన శాస్త్రం [illegible] విజ్ఞాన శాస్త్రం కోసం అని చెప్పడానికి వినియోగించానని తెలుసుకొన్న వారు ఎవరయినా చూస్తే ఆశ్చర్యపోతారు. 1965 లో భారత దేశానికి సామగ్రి కావలసివచ్చిన విషయాన్ని, అప్పుడు భారతదేశం తన మిత్రదేశాలనుండి ఏమి సమాధానం [illegible] తదితర విషయాలలో నాకు తెలిసినదానిలో సగం తెలిసినా మీరు ఆశ్చర్యచకితులు [illegible]" అని ఆయన అన్నారు.

దేశ ఎలక్ట్రానిక్ అవసరాలు, ఉత్పత్తి మధ్య పెద్ద అంతరం వున్నదని, ఎన్నో ప్రయత్నాలుచేసినా, ప్రభుత్వ రంగంలో కొత్త ఎలక్ట్రానిక్ యూనిట్లు నెలకొల్పాల్సిన అవసరం ఇంకా వున్నదని అన్నారు.

[illegible] దేశం [illegible] స్వావలంబనంగాను వుండలేదని అన్నారు.

ఈ సదస్సును రక్షణ ఎలక్ట్రానిక్స్ [illegible] నిర్వహిస్తున్నారు. మూడురోజుల పాటు జరిగే యీ సదస్సులో 90 మంది శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు పాల్గొంటున్నారు.

విజయవాడ [illegible] కాలేజీ [illegible] వెంకటేశ్వర్లు [illegible] నాయకులతో [illegible] చేస్తారు.

విశాలాంధ్ర
ఆగస్టు 15
స్వాతంత్ర్య దినోత్సవ
ప్రత్యేక సంచిక

ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 'విశాలాంధ్ర' ప్రత్యేక సంచిక ఆకర్షణీయంగా వెలువడనున్నది.
ఈ ప్రత్యేక సంచిక వ్యాపారాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది.
వ్యాపారులందరు తమ ప్రకటనలు యీ ప్రత్యేక సంచికకుపంపి మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము.
ఏజంటులు, తమ కాపీల ముందుగా రిజర్వు చేసుకోగోర్తాం.

మేనేజరు

విశాలాంధ్ర

ఉపాధ్యాయుల రిట్రెంచిమెంట్

పది శాతం పొదుపు మేరకు ప్రభుత్వం తలపెట్టిన పథకం ఫలితంగా ఉపాధ్యాయుల రిట్రెంచిమెంటు జరగదంటూ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి ఎన్నో ప్రకటనలు చేశారు మరొక వైపున రిట్రెంచిమెంటుకు సన్నాహాలను విద్యాశాఖ సాగిస్తూనే వచ్చింది

ఈ పరస్పర విరుద్ధ విధానం సుమారు రెండు నెలలు కొనసాగింది ఇప్పుడు ప్రభుత్వం ఉపాధ్యాయుల రిట్రెంచిమెంటును అమలు జరిపటానికే పూనుకున్నది. ముఖ్యంగా పెక్కు పంచాయితీ సమితులలో ప్రాథమికోపాధ్యాయులను తొలగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి

కాంగ్రెసుప్రభుత్వ హయాంలో మంత్రుల ప్రకటనలు నిజాన్ని దాచిపెటటానికి, ప్రజలను ఏమరుపాటులో ఉంచడానికి మాత్రమే ఉపకరించటం కొత్త కాదు కాగా రాష్ట్ర విద్యామంత్రి రెండు నెలలుగా చేస్తూ వచ్చిన ప్రకటనలు ఈ మోసపు విధానానికి పరాకాష్టగా ఉన్నాయి.

ప్రకటనలు చేసే ముందుగాని, కనీసం ఆ తర్వాతగాని, తనశాఖ ఎట్టి ఉత్తర్వులు జారీచేస్తున్నదో తెలుసుకోవలసిన బాధ్యత విద్యామంత్రికిలేదా? విద్యామంత్రి అడిగినా సమాచారం ఇవ్వనంత నిర్లక్ష్య ధోరణి విద్యాశాఖలో ఏర్పడ్డదా? లేక తెలిసే విద్యామంత్రి అసత్య ప్రకటనలు చేస్తూ వచ్చాడా?

ఏది ఏమైనా రిట్రెంచిమెంటు పథకాన్ని ఉపాధ్యాయ సంఘాలన్నీ కలిసి ప్రతిఘటించవలసిన సమయం ఆసన్నమైనది.

దేశంలో విద్యా సముపార్జనాకాంక్ష నానాటికి హెచ్చుతున్నది ఇది సంతోషించవలసిన అంశం. కాని కాంగ్రెసు ప్రభుత్వానికి ఈ పరిణామం బాధాకరంగా వుంది

ప్రాథమిక స్థాయినుండి కళాశాల స్థాయివరకు పెరుగుతున్న ఈ విద్యావాంఛను సంతృప్తి పరచేందుకు కొత్త పాఠశాలలు, పాత పాఠశాలల్లోనే కొత్త సెక్షనులు ప్రారంభించవలసి ఉండగా, ఆచరణలో ప్రభుత్వం తద్విరుద్ధంగా ప్రవర్తిస్తున్నది

ఉపాధ్యాయులను రిట్రెంచి చేస్తున్నది. విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి పెంచుతున్నది. ఫలితంగా ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం, నైపుణ్యం మరింతగా దెబ్బతిని, పరీక్షలలో తప్పిపోయే విద్యార్థుల సంఖ్య పెరగటం మాత్రమే జరుగుతుంది

దీనికితోడు ఉపాధ్యాయుల వేతనాల పెంపుదల విషయమై ప్రభుత్వం పూర్తి అశాస్త్రీయమైన నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తున్నది

వేతనాల స్కేళ్ళను సమూలంగా మార్చవలసిన అవసరమే లేదని పేద ప్రజలు ఎక్కువగా ఖర్చు చేసే అలవాటుకలిగి ఉన్నారనీ పే కమిషన్ వ్యాఖ్య చేయటం మధ్యయుగాల మనస్తత్వానికి చిహ్నంతప్ప ఆధునిక ప్రజాస్వామ్య ధోరణికి తార్కాణం కానేకాదు.

పెద్ద ఎత్తున జరుగుతున్న ఉపాధ్యాయుల రిట్రెంచిమెంటును ప్రభుత్వం వెంటనే నిలుపుచేయవలసి వుంటుంది అలా కానిచో ఉపాధ్యాయ సంఘాలు, తదితర కార్మిక, మధ్యతరగతి ఉద్యోగుల సంఘాల సహకారంతో తీవ్ర ఆందోళనకు పూనుకొని తీరుతాయి.

హిరోషిమా సంస్మరణ

ఇరవై రెండేండ్లక్రితం, జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అమెరికన్లు అణుబాంబులు ప్రయోగించి 2 లక్షలమంది ప్రజలను పొట్టన పెట్టుకున్న దారుణాన్ని, మానవజాతి యావత్తూ నేడు ఎంతో విషాదంతో స్మరించుకుంటున్నది

రెండో ప్రపంచ యుద్ధం ఆఖరు రోజులలో అమెరికా పై రాక్షసత్వానికి పాల్పడ్డది. అణుబాంబు ప్రయోగం లేకుండానే మరికొన్ని రోజులలో ఆనాటి జపాన్ ఫాసిస్టు పాలకులు తమ ఓటమి అంగీకరించటానికి సిద్ధంగా వున్న సమయమది అట్టి సమయంలో, అమెరికా యుద్ధాన్ని అంతం చేసేందుకు కాక తన బలదర్పాలను ప్రపంచానికి చాటుకునేందుకే పై రాక్షసత్వానికి పాల్పడ్డది

అమెరికన్ సామ్రాజ్య వాదులు అణుబాంబుల ప్రయోగానికి పూనుకొనటంతో, సహజంగానే, ఆత్మరక్షణకు, శాంతి స్థాపనకు గాను సోవియట్ సైతం అణుబాంబుల తయారీకి పూనుకున్నది ఆ పిమ్మట, బ్రిటన్, ఫ్రాన్సులు తాజాగా చైనా, అణుబాంబు తయారీ రంగంలో ప్రవేశించాయి

అణుబాంబు యుద్ధ పరికరం కాదని మానవ విధ్వంసక సాధనం మాత్రమేనని, హిరోషిమా ఉదంతంతోనే రుజువైంది అయినప్పటికీ సామ్రాజ్య వాదులు, అణు, హైడ్రోజన్ బాంబుల గుట్టలను ప్రోగు పెట్టటం ప్రారంభించడంతో ఈ పోటీ ప్రారంభమైంది.

మానవ వినాశకరమైన ఈ పోటీని నివారించే ఉద్దేశంలో సోవియట్ యూనియన్ చొరవతో కృషిచేసి అణ్వాయుధ పాటవ పరీక్షల నిషేధంపై పాక్షిక ఒప్పందాన్ని సాధించింది. సోవియట్, బ్రిటన్, అమెరికాలు మాత్రమే గాక, అణ్వాయుధాలులేని పెక్కు శాంతి కాముక రాజ్యాలు సైతం పై ఒప్పందంపై సంతకాలు చేశాయి.

మాటలలో పై ఒప్పందానికి కట్టుబడి ఉంటూనే ఆచరణలో అమెరికా పెక్కు సందర్భాలలో పై ఒప్పందానికి విరుద్ధంగా, భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను సాగించింది యీ ఒప్పందంలో సంతకంపెట్ట నిరాకరించిన, ఫ్రాన్స్, చైనాలు స్వంతంగా అణ్వస్త్ర పాటవాన్ని పెంచుకుంటున్నాయి

భారత దేశం సైతం అణుబాంబును తయారు చేయాలని, అదే ఆత్మరక్షణకు మార్గమనే వాదన ఒకటి మనదేశంలో సైతం తల ఎత్తింది

ఇజ్రాయిల్ దురాక్రమణ సందర్భంలో ఐక్య అరబ్ రిపబ్లిక్ కోరినట్లయితే తాను అణుబాంబులు సప్లయి చేయగలనని చైనా వాగ్దానంచేసినట్లు వార్త వెల్లడైంది

భారత్‌వంటి బడుగు దేశాలు అణుబాంబు తయారీ పోటీలో పాల్గొనటం కాని పశ్చిమాసియా దేశమైన ఐక్యఅరబ్ రిపబ్లిక్ అణుబాంబు తయారీ, ప్రయోగాలకు పూనుకోవటంగాని, ఆ దేశాల రక్షణ బలుపాన్ని పెంచటానికి బదులు ఆ దేశాల ఆర్థిక [illegible] పోవటానికే తోడ్పడుతుంది

ఏమంటే ఒక్కొక్క అణుబాంబు తయారీకి అపార ధనం ఖర్చవుతుంది. ఒక బాంబు తయారు చేసుకున్నంత మాత్రాన చాలదు బాంబుల గుట్ట ఏర్పడాలి. వాటిని నిర్దేశ స్థానానికి చేరవేసే రాకెట్లుండాలి ఇలాగే ఈ విష చక్రం కొనసాగుతూ వుంటుంది

ప్రతిదేశం తనంతతానై అణుబాంబుల తయారీకి పూనుకోవటం ఆత్మ రక్షణకుగాని అణుయుద్ధ నివారణకుగాని మార్గం కాదు. అణ్వాయుధ పోటీని పెంచటానికి మాత్రమే అది తోడ్పడుతుంది

కనుకనే అణుబాంబు తయారీకి భారత ప్రభుత్వం [illegible] చైనా [illegible] ఐక్యఅరబ్ రిపబ్లిక్ నిరాకరించటం - రెండూ హర్షణీయమైన శాంతికి దోహదకరమైన చర్యలు

హిరోషిమా స్మృతులకు శ్రద్ధాంజలి ఘటించే మార్గం అణుబాంబు పోటీని తీవ్రతరం చేయటంకాదు అణుబాంబు పోటీని నివారించేందుకు సర్వసమగ్ర అణ్వాయుధ ప్రయోగ నిషేధ ఒప్పందం ఏర్పాటు చేసేందుకు ఇతోధికంగా కృషిచేయటం మాత్రమే.

బసవపున్నయ్య ప్రగల్భాలు

శ్రీ
మోహిత్ సేన్
ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి సభ్యుడు

క్రొత్త [illegible] ప్రారంభం ప్రకటించిన [illegible] పెకింగ్‌లో [illegible] తెలిపిన శ్రీ బసవపున్నయ్య [illegible] మార్క్సిస్టు [illegible] పెకింగ్ [illegible] ప్రతి [illegible]

[illegible] "సిద్ధాంత [illegible]" [illegible] భారత కమ్యూనిస్టు [illegible] పార్టీ [illegible] తుఫాను [illegible]

"వ్యతిరేకం", "పంపుడు జబ్బు", "విప్లవ [illegible]", "[illegible]" మొదలైన [illegible] ఆయన వాడారు. ఆయన [illegible]

అంతకన్న ప్రమాదకరమైన విషయం ఏమిటంటే మార్క్సిస్టు పార్టీలో తీవ్రంగా కొనసాగుతున్న [illegible] "సిద్ధాంత [illegible]" తన [illegible] పెకింగ్ [illegible] మార్క్సిస్టు పార్టీలోని "తీవ్రవాదుల" బహిష్కరణ [illegible] ప్రశ్నలపరంపర నుండి తన పార్టీ [illegible] చేయటంలో ఆయన లక్ష్యం.

భారత కమ్యూనిస్టుపార్టీని సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీకి "ఏజెంట్" గానో, "అనుగ్రహం" గానో చిత్రించటానికి [illegible] సోవియట్ ఒత్తిడి మూలాననే భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమంలో చేర్పులు జరిగాయని ఆయన [illegible]

ఆయన "కనిపెట్టిన" యీ గొప్ప విషయాన్ని కొంత పరిశీలిద్దాం. భారత కమ్యూనిస్టుపార్టీని ఏజెంటు అంటూ దూషించటంలో కొత్తదనం లేదు. ప్రపంచంలోని ప్రతిదేశానికి చెందిన ప్రతి కమ్యూనిస్టుపార్టీపైనా [illegible] వేసే అపవాదే యిది. పై అపవిత్ర బృందగానంలో పెకింగ్ రేడియో, బసవపున్నయ్య తమ గొంతులను కూడా కలపడమే, యిక్కడ కొత్త విషయం.

1960 మాస్కో సమావేశం

1960 లో మాస్కోలో జరిగిన 81 దేశాల పార్టీల సమావేశంలో భారతకమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం కూడా యీ నూతన సిద్ధాంత అవగాహనలను రూపొందించటంలో తన సముచిత పాత్ర నిర్వహించిందన్న విషయాన్ని యీ మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు విస్మరిస్తాడెందుకని? సిద్ధాంత చర్చలలో స్వయంగా పాల్గొన్న భారత కమ్యూనిస్టుపార్టీ [illegible] చెప్పటంలో అర్థంలేదు.

భారత విప్లవానికి ఈ భావనలు అనుకూలమైనవన్న విషయాన్ని [illegible] భారత కమ్యూనిస్టు పార్టీ [illegible] 1961 లో విజయవాడలో జరిగిన ఆరవ పార్టీకాంగ్రెసులో [illegible] అత్యంత విస్తృతంగాను నిశితంగాను చర్చించటం జరిగింది.

ఆ పార్టీ కాంగ్రెసులో [illegible] (వారి) బసవపున్నయ్యతోపాటు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించటం జరిగింది. [illegible]

[illegible]

మార్క్సిస్టుపార్టీ అంగీకరించిన [illegible] విధానం బసవపున్నయ్య [illegible]

తమ ప్రభుత్వాల ప్రత్యేకతను సూచించటానికై తూర్పు యూరోపియన్ రాజ్యాలు వాడటం జరిగింది. అటు తర్వాత క్రమేణ [illegible] నియంతృత్వ [illegible] వ్యాప్తిలోకి తేవటం జరిగింది.

కమ్యూనిస్టుపార్టీ [illegible] వారి పత్రిక పేరు "శాశ్వత శాంతికోసం: జనతంత్ర ప్రజాస్వామికంకోసం:" అన్న విషయాన్ని గుర్తు [illegible]. ఈ వారపత్రిక ప్రకటన 1947 చివరి ప్రాంతంలో ప్రారంభమైంది.

జూలై 1949 లో చైనా ప్రజా రిపబ్లిక్ స్థాపన తరుణంలో మావో "జనతంత్ర ప్రజాస్వామిక నియంతృత్వం" అన్న నినాదాన్ని చైనా విప్లవానికి అన్వయించటం జరిగింది. అప్పుడే 'నూతన ప్రజాస్వామికం' అన్న పాత నినాదాన్ని మావో మార్చటం జరిగింది

అందుకని, బసవపున్నయ్య మహాశయుడు [illegible] మరో "పెద్ద" పార్టీవారి సిద్ధాంత రూపాలను ఆమోదించటమన్న విషయమై ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. తమ పార్టీ సిద్ధాంతాలకు సంబంధించిన ముఖ్య ప్రాతిపదికలు స్వదేశీ ప్రతిభనుండి ఉద్భవించినవి కావన్న విషయం కూడా ఆయన ఎంత త్వరగా తెలుసుకుంటే అంత ఉత్తమం.

[illegible] బసవపున్నయ్య [illegible]

అయితే, సరిగా యీ విషయాన్నే ఆయన [illegible] పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు పార్టీనుండి బహిష్కృతులైన పార్టీ సభ్యులు తమ నాయకులను [illegible] జరుగుతున్నది.

మార్క్సిస్టుల చైనా భజన

మావో అనుచరులు సోవియట్ యూనియనును, ప్రపంచంలోని అధిక సంఖ్యాక కమ్యూనిస్టుపార్టీలను [illegible] పీపుల్స్ డెమోక్రసీ [illegible] చైనా [illegible] "[illegible]" [illegible] శ్రీ బసవపున్నయ్యగారే [illegible] "చైనా [illegible]" అన్న [illegible]

మార్క్సిస్టు పార్టీకి చెందిన [illegible] సోవియట్ వ్యతిరేక [illegible] చైనా కమ్యూనిస్టుపార్టీ అంతర్జాతీయ [illegible]

మార్క్సిస్టు నాయకత్వం [illegible] "[illegible]" [illegible] పెకింగ్ [illegible]

[illegible] మార్క్సిస్టు [illegible] భారత కమ్యూనిస్టుపార్టీతో [illegible]

నవ సత్యాలు

[illegible] భారత [illegible]

[illegible] తరఫున [illegible] మార్క్సిస్టు [illegible]

[illegible] తృప్తిపడిన [illegible] బలపరచిన [illegible] చేస్తూ [illegible] మార్క్సిస్టు [illegible] "అంతర్జాతీయ [illegible]" [illegible] భారత [illegible]

"నిజమైన విప్లవ పార్టీ" [illegible] మార్క్సిస్టుపార్టీ నాయకులు [illegible] "తాంగేయుల" [illegible]

"విప్లవాత్మక" మార్క్సిస్టు నాయకులు "డాంగేయులతో" కలిసి [illegible] శ్రీ బసవపున్నయ్య చెప్పినట్లుగా భారత కమ్యూనిస్టుపార్టీ [illegible] పశ్చిమ బెంగాలు, కేరళ రాష్ట్రాలలో వారితో కలసి ప్రభుత్వంలో [illegible] "మార్క్సిస్టు [illegible]" కార్యక్రమమేమిటి?

తాను రెండు రంగాలలో, రెండు "పెద్ద" [illegible] వ్యతిరేకంగా పోరాడవలసి వస్తోందని శ్రీ బసవపున్నయ్య చెప్పటం వరిసమైనది. "తాను పనికి [illegible]" [illegible] ఏర్పడిన [illegible] "[illegible]" తమ అభిప్రాయాలను మార్చుకోవటం అంత తేలిక కాదనుకొనేవారు ఒక రంగానికి చెందుతారు

చిత్తశుద్ధితో తమ పునరాలోచనను కొనసాగించాలని కోరుతున్నవారు పార్టీలో ఎక్కువ [illegible] మొత్తం విధానాన్ని ప్రశ్నించేవారు, భారత కమ్యూనిస్టు పార్టీతోను, యితర వామపక్ష ప్రజాస్వామిక పార్టీలతోనూ సమైక్య కార్యాచరణ కావాలనే వారు రెండవ రంగంలో వుంటారు. బసవపున్నయ్యగారి వర్గ [illegible] ఎలాయన మంత్రులతోను వారు తృప్తిపడలేదు.

రెండవ రంగం

ఈ రెండవ రంగంలో మరింత ప్రమాదకర శక్తులున్నారని శ్రీ బసవపున్నయ్య అన్న విషయం నిజమే. ఎందుకంటే [illegible] శ్రీ బసవపున్నయ్య, మార్క్సిస్టు నాయకత్వంలోని ఆయన అనుచరవర్గాల రాజకీయ అస్తిత్వ ప్రాతిపదికకే ఎసరు పెట్టేవారు వీరే

ఈ వ్యక్తులు భారత కమ్యూనిస్టుపార్టీతోను, ప్రపంచదేశాల కమ్యూనిస్టుపార్టీలలో అత్యధిక పార్టీల అంతర్జాతీయ విధానంతోను తీవ్ర విభేదాలున్నాయన్న విషయాన్ని ఎవరూ నిరాకరించరు. అంత మాత్రాన, అటువంటి భేదాభిప్రాయాలు జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై సమైక్య కార్యాచరణకు అడ్డం వస్తాయని వారు భావించరు. కాలం, విప్లవ కార్యాచరణ, సౌభ్రాతృత్వంతో జరిపే నిర్మాణాత్మకమైన చర్చలు ఎటువంటి విభేదాలనైనా తొలగిస్తాయని వారంగీకరిస్తారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూ సరిగా యీ పంథాను అవలంబించింది.

విజయవాడకు చెందిన "మితవాద అవకాశవాద తిరుగుబాటు దారులు" గురించి ఆయన ఉదహరించారు. వారిని బహిష్కరించినందుకు సంతోషాన్ని కూడా వ్యక్తం చేశారు. అయితే అలా అన్నప్పుడు, ఆయన మనస్సులో వున్నది ఆ కొద్దిమంది "మితవాద అవకాశవాద తిరుగుబాటు దారులు" మాత్రమేనా? ఇంకా అనేకమంది అలాంటివారు లేరా? వారిలో కొద్దిమంది [illegible] కమిటీకి [illegible] కమిటీ [illegible] చెందిన వారు లేరా? కేరళలో [illegible] త్రివేండ్రం [illegible] శ్రీ [illegible] కొనసాగటం స్పష్టమే కదా?

దీనికి సంబంధించిన [illegible] మార్క్సిస్టుపార్టీలో నిజమైన [illegible]

వేతన స్తంభనకు నిరసన
రైల్వేమెన్స్ ఫెడరేషన్ సభ్యులలో నాయకుల వ్యక్తీకరణ

[illegible], ఆగస్టు 7

అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ [illegible] సమావేశం [illegible] 3 రోజులపాటు జరుగుతుంది. యూనియన్ నాయకులు ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగుల వ్యతిరేక విధానాలను [illegible] వేతన స్తంభనను వ్యతిరేకించారు [illegible] ఎదిరించాలని కోరారు.

ఈ సభకు 400 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ [illegible] కార్మిక, ఆర్థిక [illegible]

సభకు శ్రీ ఎ. ఆర్. [illegible] అధ్యక్షత [illegible] ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] కేంద్ర ప్రభుత్వోద్యోగుల [illegible] ప్రసంగించారు.

సమ్మెకు అవసరత [illegible] కొనసాగింపు [illegible] ఇతర ప్రభుత్వోద్యోగుల సంస్థలతో కలిసి సంయుక్త కార్యాచరణకు అవకాశాలు పరిశీలించాలని చెప్పారు.

గజేంద్రగడ్కర్ కమిషన్ [illegible] సిఫారసుల [illegible] ప్రభుత్వం [illegible] చేశారు.

ఐక్య సంఘటన ప్రభుత్వంపై మార్క్సిస్టు పార్టీ ఆందోళన
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి విమర్శ

కలకత్తా, ఆగస్టు 7

[illegible] ఐక్య సంఘటన ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఐక్యరంగంలో భాగస్వాములుగా వున్న పార్టీ [illegible] సమ్మె [illegible] పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ [illegible] అన్నారు.

మార్క్సిస్టుపార్టీ బెంగాల్ శాఖ కార్యవర్గం చేసిన తీర్మానంలోని [illegible] ప్రస్తావించి [illegible] అన్నారు. [illegible] మార్క్సిస్టుపార్టీ తీర్మానంలో వుంది. మంత్రివర్గంలో భాగస్వాములుగా తమ బాధ్యతను విస్మరించి, మార్క్సిస్టులు ఆందోళనలు చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. "[illegible] సమ్మె జరుపవలసిన అవసరం వారికి ఏమి వచ్చిందో నాకు అర్థం కావటంలేదు" అన్నారు.

"మంత్రివర్గ సమిష్టి బాధ్యతల పట్ల మార్క్సిస్టుపార్టీకి విశ్వాసం లేదని వారి తీర్మానంవల్ల తేలుతోంది. అని సి.యస్.పి. మంత్రి శ్రీ యస్. యమ్. [illegible] అన్నారు.

శ్రీ లాహిరి వ్యాఖ్య

"అనేక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం చేతులలో లేని సంగతి యథార్థమే. అవసరమయినంత [illegible] పోరాటం సాగించలేము. కాని [illegible] సంగతి యథార్థం" అని కమ్యూనిస్టు మంత్రి శ్రీ సోమనాథ్ లాహిరి అన్నారు. [illegible]

ఐక్య సంఘటనలో అనేక పార్టీలు, వర్గాలు వున్నాయి. ఈ పరిస్థితిలో [illegible] తప్పవు.

కొన్ని బలహీనతలున్నా, వర్గ పోరాటాన్ని కొనసాగించటానికి ఈ ప్రభుత్వాన్ని ఉపయోగించుకోవచ్చునని మనం భావించి [illegible] ప్రభుత్వం పట్ల మనం క్రియాశీల సహాయకర వైఖరినే అవలంబించాలి. ఆ సందర్భంలో, న్యాయమైన ఒత్తిడిని ప్రయోగించాలి" అన్నారు.

[illegible] మృతికి ఆంధ్ర ఆర్ట్స్ థియేటర్ సంతాపం

విజయవాడ, ఆగస్టు 7

ఆంధ్ర ఆర్ట్స్ థియేటర్ (విజయవాడ) సభ్యులు ఈ నెల 3 వ తేదీ రాత్రి శ్రీ [illegible] అధ్యక్షతన సమావేశమై ప్రఖ్యాత రంగస్థల, సినిమా నటులు శ్రీ [illegible] అకాల మరణానికి గాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించారు. (వి. వి.)

వేతన స్తంభనకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మె
ఎ.ఐ.టి.యు.సి. కౌన్సిల్ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ డాంగే ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 6

వేతనాల స్తంభనకూ, రిట్రెంచిమెంటుకూ వ్యతిరేకంగా అన్ని పరిశ్రమల్లోనూ సార్వత్రిక సమ్మె వీలైతే దేశవ్యాపిత సమ్మె జరపాలని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఏ. డాంగే ప్రతిపాదించారు.

ఎ. ఐ. టి. యు. సి. జనరల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ డాంగే ఈ ప్రతిపాదన చేశారు.

ఈ సమావేశానికి హాజరవుతున్న ప్రముఖులలో శ్రీయుతులు యస్. యస్. మిరాజ్‌కర్ (అధ్యక్షుడు) ఇంద్రజిత్ గుప్తా, డాక్టర్ రణేన్ సేన్ [illegible] తదితరులున్నారు.

దేశవ్యాపితంగా వివిధ పరిశ్రమల్లో నేడు సాగుతున్న వేతనాల స్తంభన, లే ఆఫ్‌లు, రిట్రెంచిమెంటులు, లాకౌట్లను శ్రీ డాంగే ప్రస్తావించి, పెట్టుబడిదారులు తమ కేర్పడిన సంక్షోభాన్నుంచి బయటపడాలనే మిషతో కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఈ అక్రమ చర్యలకు ఒడిగడుతున్నారని చెప్పారు.

నక్సల్‌బరీ రైతు ఉద్యమానికి ట్రేడ్ యూనియన్ ఉద్యమం [illegible] శ్రీ డాంగే చెప్పారు

నక్సల్‌బరీ సమస్య ప్రధానంగా భూముల నుండి రైతులను బేదఖలు చేయటం వలన తలెత్తినదని, దానిని ఆ దృష్టితో పరిష్కరించాలని శ్రీ డాంగే స్పష్టీకరించారు.

నక్సల్‌బరీలో పోలీసు చర్యలు
ముగియవచ్చాయని పోలీస్ సూపరింటెండెంట్ వెల్లడి

సిలిగురి, ఆగస్టు 7

నక్సల్‌బరీ కల్లోలిత ప్రాంతాల్లో [illegible] వచ్చిన పోలీసు చర్యలు ముగియవచ్చాయని డార్జిలింగ్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ [illegible] ముఖర్జీ నిన్న ఇక్కడ విలేకరులతో చెప్పారు. అయితే [illegible] నాయకులందరూ [illegible] పోలీసులు [illegible]

నక్సల్‌బరీ కల్లోలాలు [illegible] 700 మందిని అరెస్టు చేయగా వారిలో 310 మందిని బెయిలుపై విడుదల [illegible]

[illegible] పోలీసు [illegible] ప్రాంతంలో [illegible] పోలీసులు [illegible]

[illegible]

[illegible]

విజయవాడ [illegible] మరో విమానం
ఆగస్టు 8 నుండి

విజయవాడ, ఆగస్టు 8

విజయవాడ విమానాశ్రయంనుండి ఆగస్టు 8 నుండి భారత విమానసంస్థ హెచ్. ఎస్. 748 సర్వీసు ప్రారంభమవుతున్నది. ఈ విమానం వారానికి [illegible] ప్రయాణిస్తుంది.

వేళలు: విజయవాడనుండి 10.30 గంటలకు [illegible] 11.00 గంటలకు వైజాగ్ [illegible] వైజాగ్ నుండి 13.50 గంటలకు [illegible] తిరిగి 14.20 గంటలకు [illegible]

హెచ్.యస్. 748 భారత రంగంలో [illegible] విమానం. [illegible] ప్రయాణీకులు [illegible]

బీహార్ కాంగ్రెసు ప్రాణప్రతిష్ఠ యత్నం
ప్రదేశ్ కమిటీ అధ్యక్షుని రాజీనామాకై 7 గురు నాయకుల డిమాండ్

పాట్నా, ఆగస్టు 7

రాష్ట్రంలో కాంగ్రెసుకు ప్రాణప్రతిష్ఠ చేసేందుకు బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ రాజేంద్రమిశ్రా బహిరంగంగా రాజీనామా చేయాలని 7 గురు ప్రముఖ బీహార్ కాంగ్రెస్ నాయకులు నిన్న ఒక సంతకాలతో కూడిన ప్రకటనలో డిమాండ్ చేశారు.

సంతకందారుల తరఫున [illegible] ఈ ప్రకటనను నిన్న పత్రికా గోష్ఠిలో విలేకరులకు సమర్పించారు పత్రికా గోష్ఠికి ఇంకా శ్రీయుతులు [illegible] భోలా పాశ్వాన్, [illegible] (మాజీ మంత్రులు), [illegible] (ముగ్గురు శాసన సభ్యులు) [illegible] హాజరయ్యారు. ప్రకటనలో పేర్కొన్న [illegible] హాజరుకాలేదు. [illegible]

గత ఎన్నికలలో బీహార్లో కాంగ్రెసు పరాజయానికి నాయకత్వమే కారణమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పాక్‌లో భారత వ్యతిరేక ప్రచారం
పి. యస్. పి. పార్లమెంటు సభ్యుడు శ్రీ గుహా విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

తూర్పు పాకిస్థాన్‌కు స్వయంప్రతిపత్తి కావాలని అక్కడ ప్రారంభమైన ఉద్యమం [illegible] పాకిస్థాన్ [illegible] భారత వ్యతిరేక ప్రచారం [illegible] పి.ఎస్.పి. [illegible] పార్లమెంటు సభ్యుడు శ్రీ సమర్ గుహా [illegible]

[illegible] బెంగాలీ [illegible] భారత [illegible] అన్నారు.

[illegible] అన్నారు.

శ్రీ బసవరాజు సుబ్బారావుకు సన్మానం
[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఆగస్టు 7

నటశేఖర శ్రీ బసవరాజు సుబ్బారావుగారికి, ఉత్తమ కళాపోషకులు, యువ రచయిత, చిలకలూరిపేట వాస్తవ్యులు శ్రీ మద్దినేని రామకృష్ణమూర్తిగారికి నిన్న సాయంత్రం యిక్కడ శ్రీ రామమోహన లైబ్రరీలో శ్రీ గురజాడ కళామందిర్ వారు సన్మానం జరిపారు

ఈ సందర్భంగా వీరిరువురికి గజమాలలను, నూతన వస్త్రాలను బహూకరించి సన్మానించారు.

సన్మానసభకు సినీ. నాటక కళాకారులు శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తి అధ్యక్షత వహించారు.

సభాప్రారంభంలో శ్రీ గురజాడ కళామందిర్ నిర్వాహకులు శ్రీ ఎ. శివరామిరెడ్డి స్వాగతం చెప్పారు.

శ్రీ దీక్షితులు ప్రసంగిస్తూ శ్రీ సుబ్బారావుగారు బళ్ళారి రాఘవగారి సహచరులుగా ఉండి ఉత్తమ నాటక ప్రదర్శనలిచ్చి ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించిన కళాకారులని అన్నారు.

కళా హృదయం ఉన్న కళాపోషకుల కోవకు చెందినవారు శ్రీ రామకృష్ణమూర్తి అని ఆయన తెలిపారు.

అభ్యుదయ రచయిత శ్రీ మైత్రేయ ప్రసంగిస్తూ, కళ మానవుని జీవితంలో [illegible] అర్థంచేసుకున్న కళాకారులు నేడు వీరిరువురిని సన్మానం చేస్తున్నారని, మానవ జీవితంలోని [illegible] ప్రదర్శించి నవరసాలు ఒలికించిన వారే కళాకారులని అన్నారు.

ఈ నాటి సాంఘిక నాటకాలు రసహీనంగా ఉంటున్నాయని అన్నారు.

[illegible] లేకుండా పెద్దవాళ్ళను గౌరవించటం ప్రతిపౌరుని బాధ్యత అని తెలిపారు.

శ్రీ [illegible] హనుమంతరావు మాట్లాడుతూ, శ్రీ సుబ్బారావుగారు [illegible] శ్రీ రామకృష్ణమూర్తి రచించిన 'పవిత్ర హృదయాలు' నాటకం గొప్పదని అన్నారు.

శ్రీ [illegible] శ్రీ బసవరాజు సుబ్బారావుగారి గుణగణాలను ప్రశంసించారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీయుతులు బసవరాజు సుబ్బారావు, మద్దినేని రామకృష్ణమూర్తి [illegible]

సభ అనంతరం శ్రీ గురజాడ కళామందిర్ వారిచే '[illegible]' అనే సాంఘిక నాటకం ప్రదర్శింపబడింది.

ఈ నాటకంలో పాత్రధారులుగా శ్రీయుతులు ఎ. శివరామిరెడ్డి, వై. శంకరరావు, జి. కృష్ణమూర్తి, ఎ. నాగేశ్వరరావు, యమ్. [illegible], కుమారి భారతి నటించారు. ఈ నాటకానికి శ్రీ ఎ. శివరామిరెడ్డి దర్శకత్వం వహించారు.

పంజాబీ ప్రముఖ రచయిత్రి అమృత [illegible]

* * *

[illegible] నేపాల్ రాయబారిగా నియమితులైనారు.

ఒంగోలు తాలూకాలో వంద ఎకరాల చెరువు బంజరు సాగు

వ్యవసాయ కార్మిక సంఘ నాయకత్వాన కృషి

ఒంగోలు, ఆగస్టు [illegible]

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా పల్లూరు గ్రామంలో వంద ఎకరాల చెరువుబంజరును గ్రామ హరిజనులు, [illegible] సాగు ప్రారంభించారు.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకత్వాన జూలై 11 వ తేదీన ఈ బంజరు సాగు ప్రారంభించ బడింది.

ఈ బంజరును పేదలైన ఈ ప్రజానీకానికి [illegible] తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం జూలై 11 వ తేదీన జిల్లా కలెక్టరుకు అర్జీ పంపింది.

రాజమండ్రిలో బియ్యానికి కటకట

రాజమండ్రి, ఆగస్టు 5

గత రెండు మూడు రోజులుగా రాజమండ్రిలో తిరిగి జనం బియ్యం కొరకు కటకట పడుతున్నారు. కిలో 80 పైసల కన్న [illegible] బియ్యం కిలో రు 1.35 కి అమ్ముతున్నారు. గత రెండు మూడు రోజులుగా బియ్యం కొరతకు కారణం "మహారాష్ట్రకు బంజారా కొటాకోటా బియ్యాన్ని పూర్తిగా యివ్వ [illegible] మిల్లర్లు నిరాకరించి నగరం [illegible]" అని, నగరం కోటా తెచ్చినా [illegible] తీసుకురాలేదని కొందరంటున్నారు. మిల్లర్లు కోటా బియ్యానికి [illegible] అమ్ముకుంటున్నారని కొన్ని [illegible] వస్తున్నాయి. ఏది ఏమైనా ప్రజలు బియ్యం విషయంలో అనేక రకాల ఆందోళనలు ప్రకటిస్తున్నారు. అధికార్లు వెంటనే బియ్యం [illegible] తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రాజమండ్రిలో బియ్యం పట్టివేత

రాజమండ్రి, ఆగస్టు 5

శ్రీ వి. వెంకటరామారెడ్డి డి. ఎస్. పి. స్పెషల్ బ్రాంచి, విజయవాడ, ఈనెల 3 వ తేదీనుండి [illegible] రాజమండ్రి [illegible] కొన్ని బియ్యపు దుకాణాలపై దాడిచేసి సుమారు 350 బస్తాల [illegible] బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంలో [illegible] శ్రీ [illegible] అనే [illegible] తెలిసింది.

పై స్వాధీనం చేసుకున్న బియ్యం [illegible]

(వి.వి.)

పెడనలో బియ్యం కొరత

కలెక్టరుకు మెమోరాండం

పెడన, ఆగస్టు 4

కృష్ణాజిల్లా పెడన గ్రామంలో బియ్యం కొరకు ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. 15 రోజులు క్రిందట బండరు సబ్ డివిజనల్ ఆఫీసరు 140 క్వింటాళ్ళను పర్మిట్లు యిచ్చినారు. అప్పటినుండి యింతవరకు పర్మిట్లు యివ్వలేదు. [illegible] పట్నం కోఆపరేటివ్ స్టోర్సు [illegible] బియ్యం కూడా యివ్వడం లేదు. గ్రామంలో చాలా ఆందోళనగా వుంది. పంచాయతీ సర్పంచ్ [illegible] పంచ్ శ్రీ [illegible], పంచాయతీ మెంబర్లు శ్రీ [illegible], శ్రీ [illegible] మొహిద్దీన్, కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ [illegible] ఆగస్టు 1 న [illegible] కలెక్టరును [illegible] కలిసి [illegible] వివరించారు. [illegible] బియ్యం అమ్మించాలన్నారు.

(వి. వి.)

రాజోలు తా॥ నుండి ధాన్యం ఎగుమతులు నిలిపివేయాలి

పట్టణ ప్రజల డిమాండ్

రాజోలు, ఆగస్టు 5

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకాలో ధాన్యం ధరలు విపరీతంగా పెరుగుతున్నవి. 75 కి. జ. బస్తా [illegible] రు. 46.00 రు. [illegible] రు. 44.00 లు అమ్ముతున్నవి. అందువల్ల యీ తాలూకా నుండి ధాన్యం ఎగుమతులను వెంటనే నిలిపివేయాలని ప్రజానీకం డిమాండ్ చేస్తున్నారు.

తాలూకాలో ధరలు [illegible] [illegible] తాలూకా అవసరాలకు సరిపడే నిల్వలు [illegible]

డంకంపట్టు పోలీసు కాల్పులు

8 మందికి గాయాలు

కలకత్తా, ఆగస్టు 3

[illegible] పోలీసులు [illegible] 10 రౌండ్ల కాల్పులు జరిపారు. [illegible] 8 మంది [illegible] 21 మందిని [illegible] అరెస్టు చేయడం జరిగింది. [illegible] ఆస్పత్రికి తరలించడం జరిగింది.

మద్రాసు హార్బరులో 7 చిన్న షాపులకు అగ్నిప్రమాదం

మద్రాసు, ఆగస్టు 5

మద్రాసు [illegible] హార్బరులో 7 చిన్న షాపులు [illegible] అగ్నిప్రమాదం సంభవించింది [illegible]

[illegible]

ఉత్తరప్రదేశ్

రాష్ట్రప్రభుత్వోద్యోగుల డి. ఎ. హెచ్చింపు

సాలీనా రు 15 కోట్లకు పైగా వ్యయం:

లక్నో, ఆగస్టు 6

గత జనవరిలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్, కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా రాష్ట్ర ఉద్యోగులకు డి ఎ ఇవ్వాలని సిఫారసు చేసింది.

ఈ కమిషన్ సమర్పించిన నివేదిక నిన్న రాష్ట్ర శాసన మండలిలో ప్రవేశ పెట్టబడింది. [illegible] కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల [illegible] డి. ఎ. [illegible] అని సిఫారసు చేసింది. ఈ పెరిగిన ఈ సంవత్సరం జనవరి నెల నుండి [illegible] ఇవ్వాలనికూడా సిఫారసు చేసింది.

ఈ డి. ఎ. పెంపుదల సిఫారసు వలన రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి రు. 15 కోట్లకు పైగా వ్యయం కాగలదని కమిషన్ అంచనా వేసింది.

లక్షరూపాయల నల్లమందు అక్రమ రవాణా పట్టివేత

గౌహతి, ఆగస్టు 5

ఉత్తరప్రదేశ్ నుండి అస్సాంకు [illegible] అక్రమ రవాణా అవుతున్న లక్షరూపాయల విలువైన నల్లమందును ఎక్సైజు ఆఫీసర్లు [illegible] పట్టుకున్నారు.

ఈ సందర్భంలో [illegible] వ్యక్తులను అరెస్టుచేశారు.

ఈ నల్లమందు ఒక ప్రైవేటు కారులో రవాణా చెయ్యబడుతోంది.

[illegible] తాలూకాలో [illegible] తెలుస్తోంది.

[illegible]

కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్లపై ఇటీవల జరిగిన పోలీసు జులుం

[విశాలాంధ్ర విలేకరి కథనం]

కర్నూలు, ఆగస్టు 5

కర్నూలు జనరల్ ఆస్పత్రి క్యాజువాలిటీ డాక్టరుకు జూలై 30 న సి. ఐ. డి. [illegible] ఇన్‌స్పెక్టరు ఒక కేసు [illegible] [illegible] డాక్టరును [illegible] ఆ కేసు విషయమై కొంత [illegible] డాక్టరు [illegible] ఇన్‌స్పెక్టరు [illegible]

[illegible]

రాష్ట్రపతిగా [illegible]

ఆగస్టు 15 న భారత స్వాతంత్ర్య దినోత్సవం

భారత - సోవియట్ సాంస్కృతిక సంఘ విజయవాడశాఖ ఆధ్వర్యాన

విజయవాడ, ఆగస్టు 4

భారత సోవియట్ సాంస్కృతిక సంఘం విజయవాడ శాఖ కార్యదర్శి శ్రీ వి. వి. కృష్ణారావు అధ్యక్షతన ఆగస్టు 15 న [illegible] [illegible] కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది.

ఉదయం కార్యక్రమం

[illegible]

పతాక ఆవిష్కరణ: శ్రీ [illegible] కృష్ణారావు (విజయవాడ [illegible] అధ్యక్షులు)

విషయం: 20 సంవత్సరాల [illegible] భారత - సోవియట్ సంబంధాలు.

అధ్యక్షులు: శ్రీ [illegible]

వక్తలు: శ్రీ [illegible], శ్రీ [illegible] (ఎం. పి.) శ్రీ [illegible]

మధ్యాహ్న కార్యక్రమం

[illegible]

సాహిత్య గోష్ఠి

అధ్యక్షులు: శ్రీ [illegible] ఎం. ఏ. (ఆంధ్రజ్యోతి ప్రధాన సంపాదకులు.)

వక్తలు: [illegible] శ్రీ [illegible] శ్రీ [illegible] రావు (ఆకాశవాణి). [illegible]

రష్యన్ సినిమా ప్రదర్శన

సాహిత్యగోష్ఠి అనంతరం [illegible] రష్యన్ సినిమాల ప్రదర్శన జరుగుతుంది.

కర్నూలు, ఆగస్టు 5

[illegible] 12 న [illegible] వేడుకలను [illegible] వచ్చారని తెలుస్తోంది.

ఈ సమావేశానికి [illegible]

ఈ రోజులపాటు జరిగే ఈ సమావేశాన్ని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ప్రారంభిస్తారు.

ప్రజాపోరాటాల్లో వామపక్ష పార్టీల ఐక్యత ఆవశ్యకత

గుంటూరు కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సమావేశంలో ప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖర్ ఉద్బోధన

గుంటూరు, ఆగస్టు 5

ఆంధ్రలో జరుగుతున్న ప్రజాపోరాటాల్లో కమ్యూనిస్టు, మార్క్సిస్టు, సంయుక్త సోషలిస్టుపార్టీలు సమైక్యపరచి కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం వహించగలిగినప్పుడు ఉజ్వల భవిష్యత్తు కలదని రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ తెలియజేశారు.

[illegible] కమ్యూనిస్టు పార్టీ [illegible] సమావేశం [illegible] కాంపెనీలో జూలై 31 [illegible] శ్రీ కె. వి. కృష్ణారావు అధ్యక్షత వహించింది. [illegible]

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, జిల్లా సమితి కార్యదర్శి శ్రీ [illegible] కృష్ణ [illegible] సమావేశం [illegible]

ప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖర్ [illegible] [illegible]

[illegible]

తిరుపూరు మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు స్టే

తిరుపూరు, ఆగస్టు 4

తిరుపూరు కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఎన్నిక 23-7-67 జరిగేవిధంగా [illegible] [illegible] ఎన్నిక 27-7-67 న [illegible] [illegible]

హెచ్. యస్. 748 విమాన ప్రయాణం

హైదరాబాద్ - విజయవాడ - విశాఖపట్నంల మధ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 6

కేళ్కరాతి పోటీలకు అంతరాయం

కలకత్తా, ఆగస్టు 7

[illegible] ప్రదర్శనలు, సినిమాల ప్రదర్శనలు [illegible] అంతరాయం కల్పించింది.

[illegible] ప్రదర్శనలు ఆపేశారు. [illegible] పరిశీలించింది.

[illegible] నాయకత్వం వహిస్తున్నారు.

విజయవాడలో శ్రీ పశుపతి గోత్రవేదమే

విజయవాడ, ఆగస్టు [illegible]

విజయవాడ స్థానిక [illegible] గ్రంథాలయంలో 'పశుపతి గోత్రవేదం' నాటక అధ్యక్షతలో శ్రీ పశుపతి (మద్రాసు) రచించిన [illegible] గంటలకు జరిగినది.

* * *

[illegible] కేంద్రాలు అధికం [illegible] తెలుస్తోంది.

* * *

రాజ్యాంగ ప్రశ్నోత్తరాలు

గ్రామీణ బ్యాంకుల పద్ధతి రేట్లు

క్రమబద్ధంచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 7

గ్రామీణ బ్యాంకుల వడ్డీరేట్లను క్రమబద్ధం చేసే సమస్య పరిశీలనలో వుందని, అంతేకాదు సహకార బ్యాంకుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం [illegible] సహకార శాఖ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం, నేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రస్తుతం సహకార బ్యాంకు వడ్డీ రేట్లు సగటు [illegible] శాతం వుండగా కొన్ని సంవత్సరాల్లో 10 శాతం కూడా వుందని శ్రీమతి [illegible] లోక్‌సభ సభ్యుడు శ్రీ [illegible] ప్రశ్నకు జవాబుగా చెప్పారు. అధిక వడ్డీ శాతం వసూలు చేసే స్థితి తగ్గించాలని, కనీసం 1 శాతం కావచ్చుని ఆయన చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో 20 నిమిషాల పాటు సభ్యులు ఈ విషయాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. అధిక వడ్డీ రేట్లవల్ల గ్రామీణ ప్రాంత సహకార సంఘాల అప్పులు నిర్వహించడం కష్టమని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాము సభ్యులతో ఏకీభావం చేసుకొని సహకార సంఘాల వడ్డీలను ఏర్పాటు, సహకార సంస్థల చట్టాలలోను ఇమిడిన వున్నాయని అన్నారు.

సహకార బ్యాంకుల సంఘాల పరిపాలన రాష్ట్రప్రభుత్వాలకే వదిలారు. వాటి అభివృద్ధి కూడా వివిధ రాష్ట్రాలలో రకరకాలుగా వున్నాయన్నారు.

అధికారాలను తొలగించటం ద్వారా, తప్పుడు పనులు చేసిన వారిపట్ల కఠినంగా వర్తించటం ద్వారా సహకార ఉద్యమం [illegible] రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలని కేంద్రం వత్తిడి చేస్తోందన్నారు. కొన్ని రాష్ట్రాలు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు.

వ్యవసాయదారుల వద్ద వడ్డీ ప్రాతిపదికపైనే కాకుండా, పంటల పాతికవేల సహాయాలు ఇచ్చే పద్ధతిని పాటించటం విషయంలో ఇటీవల సూచించిందని శ్రీ చిత్తరంజన్ [illegible]

మధ్యప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ

సంయుక్త విధాయక్ దళ రాజమాత ఛాయన

ఇండోర్, ఆగస్టు 6

ఇప్పుడు 31 మంది సభ్యులతో వున్న మధ్యప్రదేశ్ మంత్రివర్గాన్ని అవసరమైతే విస్తరింపజేయటం జరుగుతుంది అని సంయుక్త విధాయక్ దళ నాయకురాలు గ్వాలియర్ రాజమాత విజయరాజే సింధియా నేడు విలేకరులతో చెప్పారు.

కాంగ్రెసులో ఫిరాయించి వచ్చిన మరికొందరు సభ్యులు సంయుక్త విధాయక్ దళ్‌లో చేరే అవకాశం వుంది. వారిలో కొందరికి మంత్రి పదవులు యివ్వవలసి రావచ్చు. అనంతా ఒక రాజకీయ పరిణామం. మనకు యిష్టం వున్నా లేకపోయినా రాజకీయ ఈ రోజుల్లో యిలాంటి పరిస్థితి అని ఆమె అన్నారు.

శ్రీ రఘురామయ్యపై ఎన్నికల పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 7

కేంద్ర పెట్రోలియం, రసాయనశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఎన్నికను సవాలుచేస్తూ శ్రీ యన్. వి. ఎల్. నరసింహారావు తదితర ఇంకా కొంతమంది వేసిన ఎన్నికల పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కొండయ్య నేడు కొట్టివేశారు.

శ్రీ రఘురామయ్య గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎన్నికయిన విషయం పాఠకులకు విదితమే.

పెదపాలెం గ్రామంలో రు. 148 ల ఖర్చు వృధాయైతే?

నాగులపాడు?, ఆగస్టు 8

ఏలూరుపట్నం జిల్లా [illegible] మండలం చింతపల్లి తాలూకా కొత్తూరు గ్రామంలో [illegible] సిరిగాని [illegible] పెదపాలెం [illegible] అధ్యక్షుడు [illegible] సేకరించారు. శ్రీ [illegible] శ్రీ కేదారి లక్ష్మయ్య, [illegible] ముద్దాయిపై శ్రీ కేదారి [illegible] స్థానిక ఎస్. ఐ. 12-7-67వ తేదీన సభ్యులకు కొన్ని రు 5800.00 లు యిచ్చి రు 100.00 అదనపు రు 8.00 వంతున రు148.00 అదేరోజుకు వసూలు చేశారు.

భారత-పాకిస్తాన్ సరిహద్దులో 144వ సెక్షన్

కలకత్తా, ఆగస్టు 8

భారత-పాకిస్తాన్ సరిహద్దున 3 మైళ్ళ దూరంలో రాత్రి 9 నుండి ఉదయం 6 గంటల వరకు వ్యక్తులు, వాహనాల కదలికను నిషేధిస్తూ [illegible] 144 సెక్షను విధించారు.

పాకిస్తాన్‌ నుండి కొందరు వ్యక్తులు దొంగతనాలు చేస్తుండటం కోసం ఈ చర్య తీసుకోబడింది.

ఆగస్టు 1 నుండి ప్రారంభమైన ఈ నిషేధం రెండు నెలలపాటు అమలులో వుంటుంది.

కలకత్తాలో హిరోషిమా దినం

కలకత్తా, ఆగస్టు 7

కలకత్తా నగరంలో నిన్న సర్వోదయ శాంతి సంఘం ఆధ్వర్యాన 'హిరోషిమా దినం' జరిపారు. ఈ సందర్భంగా సర్వోదయ కార్యకర్తలు, ప్రజా ప్రముఖులు శాంతి ప్రదర్శన జరిపారు.

పశ్చిమ బెంగాల్ సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ చారుచంద్ర భండారి, సర్వోదయ నాయకులు శ్రీ సురేష్‌చంద్రదాస్‌లు నాయకత్వాన ప్రదర్శన జరిగింది. హిరోషిమా నాగసాకి బాధితుల స్మృతికి నివాళులర్పిస్తూ, ప్రపంచ శాంతి ఉద్యమాన్ని కోరుతూ ప్రదర్శకులు ప్లాకార్డులు పట్టుకొని ప్రదర్శించారు.

దౌరంగి రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద ప్రార్థన జరిపారు.

కొన్ని దేశాలు అణ్వస్త్ర పరీక్షలను జరుపుతూ ప్రపంచ శాంతికి భంగం కలిగించే [illegible] నిర్మాణం చేయకూడదు. [illegible] శ్రీ భండారి ప్రదర్శనల ఉద్దేశించి మాట్లాడుతూ చెప్పారు.

గోదావరి వరద తగ్గుముఖం

హైదరాబాద్, ఆగస్టు 7

గోదావరి నదిలో నిన్న రాత్రి నుంచి వరద తగ్గుముఖం పట్టింది.

భద్రాచలం వద్ద ఆదివారం ఉదయం నీటిమట్టం 8.5 అడుగులు వుంది అంటే గత 24 గంటల్లో 2.5 అడుగులు తగ్గింది.

ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 12.2 అడుగులకు పెరిగింది. ప్రస్తుత పరిస్థితిలో గోదావరికి వరద రావటం యింకా లేదు.

[illegible] భద్రాచలం కూనవరం మొదలైన చోట్ల కూడా నదిలో వరద తగ్గిపోయింది.

ఇండియన్ అధ్యయన అక్టోబరు విప్లవ 50వ వార్షికోత్సవం

కేరళలో ప్రారంభం

ఎర్నాకుళం, ఆగస్టు 6

[illegible] భారత సోవియట్ సాంస్కృతిక సమితి అధ్యక్షులు అయిన శ్రీ కె. పి. యస్. మీనన్ ఇక్కడ నవంబర్ అక్టోబర్ విప్లవం 50వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ, భారత స్వాతంత్ర్యం 20వ వార్షికోత్సవ సందర్భంలో దేశసేవకు అంకితం చేసుకోవడంతో పాటు, భారత సోవియట్ స్నేహాభివృద్ధికి కూడా అంతర్జాతీయతతో కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

భారత్ సోవియట్ దేశాల స్నేహాభివృద్ధికి ఇస్కస్ నాయకుడు అక్టోబరు విప్లవ 50వ వార్షికోత్సవాన్ని ముగింపు పాటు [illegible]

భారత స్వాతంత్ర్య దినం ఆగస్టు 15 నాటి నుండి ఈ ఉత్సవం ప్రారంభమై [illegible]

[illegible] ప్రపంచంలో [illegible] భారత స్వాతంత్ర్య ఉత్సవాన్ని [illegible] అక్టోబర్ విప్లవం 50వ వార్షికోత్సవాన్ని భారత ప్రజలు జరుపుకోవటంతో ఈ రెండు దేశాల స్నేహసంబంధాలలో ఒక కొత్త యుగం ప్రారంభం అయిందని అన్నారు.

[illegible] సాంప్రదాయాలు [illegible] తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

[illegible] ప్రసంగిస్తూ [illegible] 50వ సోవియట్ కాంగ్రెసు [illegible] ప్రకాశవంతంగా [illegible] పార్లమెంటరీ [illegible] అవగాహన [illegible] అన్నారు.

గాంధీ [illegible] భారతదేశంలో సోషలిజం అభివృద్ధి జరిగింది అని ఆయన [illegible] ప్రశంసించారు. భారత పార్లమెంటు ఉపాధ్యక్షుడు [illegible] గా [illegible] ప్రసంగాలు [illegible]

లంపహాడు సమితిలో 32 మంది పేర్ల తొలగింపు

సమితి అధ్యక్షుని ఆదేశాన్ని సైతం ఉల్లంఘించిన బి.డి.వో దుశ్చర్య

కర్నూలు?, ఆగస్టు [illegible]

[illegible] జిల్లా లంపహాడు పంచాయతీ సమితి [illegible] ప్రభుత్వం నుండి 10% [illegible] 12 మంది పేర్లను ఈ నెల 1వ తేదీ నుండి డిస్మిస్ చేస్తూ ఈ నెల 2 తేదీన బి. డి. వో. ఉత్తర్వు చేశారు. వారి ప్రమాదం 1962 నుంచి సమితిలో ఇక్కడ న్యాయంగా [illegible] డిస్మిస్ చేశారు. ఒక మరియు [illegible] ఉద్యోగులు డిస్మిస్ అయినారు.

తే. 3-8-67 సమితి అధ్యక్షుని ఎన్నిక జరిగి శ్రీ బి. సుందరరామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. ఎన్నికయిన వెంటనే డిస్మిస్‌మెంటు నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినారు. కాని బి.డి.వో. గారు డిస్మిస్‌మెంటు అమలుజరిపించిన విషయం తెలుస్తున్నది.

ప్రభుత్వంనుండి స్థానికంగా మంజూరు [illegible] కొత్త సెక్రటరీలు [illegible] ప్రభుత్వం [illegible] బి. డి. ఓ. [illegible] డిస్మిస్ చేయడం ప్రభుత్వం [illegible] అన్యాయం [illegible]

[illegible] డిస్మిస్‌మెంటు నిలుపుదల చేసిన సమితి ప్రెసిడెంటు శ్రీ బి. సుందరరామిరెడ్డిని అభినందిస్తూ నిరంకుశ బి. డి. ఓ. పై అభిశంసన జరిపి డిస్మిస్ చేసిన సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ డి. రామిరెడ్డి ప్రకటిస్తున్నారు.

సాహిత్య గోష్ఠి

శ్రీ పెదిభొట్ల నవలా పఠనం

విజయవాడ, ఆగస్టు 7

5-8-67వ తేదీ శనివారం సాయంత్రం విశాలాంధ్ర ప్రచురణాలయంలో జరిగిన సాహిత్యగోష్ఠి కార్యక్రమంలో సుప్రసిద్ధ కథారచయిత శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య తన కొత్త నవలను చదివి వినిపించారు.

ఆ తర్వాత జరిగిన చర్చలో పాల్గొన్న సాహితీపరులు పెద్దిభొట్ల అభిరుచిగల వారి జీవితాలను చిత్రించడంలో [illegible] పాత్రలను సాధించారన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

సాహిత్య గోష్ఠి కన్వీనరు శ్రీ [illegible] నవల ద్వితీయ భాగాన్ని శ్రీ పెద్దిభొట్ల 12-8-67న చదివి వినిపిస్తారని ప్రకటించారు. (వి. వి.)

ధావలిలో 80 కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు

శ్రీకాకుళం, ఆగస్టు 7

ధావలిలో జరిగిన కుటుంబ నియంత్రణ శిబిరంలో గత మూడు రోజుల కాలంలో 80 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేశారు. 35 మందికి లూపులు అమర్చారు. ధావలి మున్సిపల్ సిబ్బంది సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా॥ రాయుడు [illegible]. జిల్లా కుటుంబ నియంత్రణాధికారి డా॥ రామమూర్తి యీ క్యాంపును నిర్వహించారు.

డా॥ శ్రీనివాసులు, పార్థసారథి, ఆనందరావు శస్త్రచికిత్స నిర్వహించారు. డా॥ లక్ష్మి [illegible] అన్నారు.

కాంగ్రెసుకు చావన్ రాజీనామా వార్త అబద్ధం

కేంద్ర హోం మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 7

51 మంది కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులతో సహ తను కేంద్ర హోం మంత్రి (చావన్) [illegible] ఆ [illegible] కొన్ని పత్రికల్లో వెలువడిన వార్తలు అబద్ధమని శ్రీ వై. బి. చావన్ నేడొక ప్రకటనలో ఖండించారు.

"ఇది వార్త కల్పితం, అబద్ధం, అవాస్తవం" అని ఆయన అన్నారు.

బొంబాయినుంచి వెలువడే మరాఠీ దినపత్రిక ప్రకటించిన వార్తను చావన్ ఖండిస్తూ "నేను కాంగ్రెస్ వాదిగా రాజకీయ జీవితం ప్రారంభించాను. [illegible] సభ్యునిగానే [illegible] కోరుకుంటాను" అని అన్నారు.

"కాంగ్రెసు ఎప్పటి [illegible] ఆదర్శం ఉంది. [illegible] గౌరవం వుంది." అని చావన్ అన్నారు.

శ్రీ చావన్, మరో 50 మంది కాంగ్రెస్ [illegible]

* * *

[illegible] నిరాకరించారు.

[illegible] ప్రజాస్వామ్యానికి అత్యంతమైన ప్రాధాన్యత [illegible]

ఆ [illegible] ప్రస్తుత పరిస్థితికి [illegible] అని శ్రీ మీనన్ అన్నారు.

చావన్ నిరాకరణ

(1వ పేజీ తరువాయి)

పార్లమెంటు సభ్యులు పికెటింగ్ చేయదలచిన వ్యక్తులు ముందు జాగ్రత్త నిమిత్తం కొన్ని చర్యలు తీసుకొన వలసి వచ్చిందని అన్నారు. కేరళ ఎం. పి. ల పికెటింగ్ ప్రతిపాదనలో, ప్రధాని రాకపోకలకు, కార్యకలాపాలకు అవరోధం కల్పించబూనే అంశం మిళితమైవున్నదని వారించారు.

కేరళ పార్లమెంటు సభ్యులపై పోలీసులు చేయి చేసుకున్నారని, సభ్యులను పోలీసులు పడదోశారని ప్రతిపక్ష సభ్యులు తెల్పారు. పార్లమెంటు సభ్యులను, ఆమె పట్ల ప్రాణహాని కలిగించారని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా నిరసించారు.

కేరళ పార్లమెంటు సభ్యుల ప్రదర్శనలో పాల్గొన్న శ్రీ చవన్ మాట్లాడుతూ, ప్రధాని భవనం ఎదుట జరిగిన ఘటనలు హోం మంత్రి శ్రీ చావన్ స్వయంగా వర్ణించి [illegible] అన్నారు. హోం మంత్రి న్యాయ [illegible] పోలీసుల [illegible] చేశారని, ఆయనలో ఒకటి పార్లమెంటు హక్కులను ఉల్లంఘించి వ్యవహరించటమేనని అన్నారు.

వాస్తవాలని తాను విశ్వసించిన నాటికే సభకు చెప్పానని, ప్రతిపక్ష సభ్యులే నిందలు వేస్తూ, కొన్ని సంఘటనలను వక్రీకరించిన విషయాలను చెప్పారని శ్రీ చావన్ బదులిచ్చారు.

సభ్యులు తన స్వంత అనుభవాన్ని చెప్తుండగా, వారిని తప్పు అని పోలీసులు [illegible] పేర్కొంటున్న సత్యమంటూ హోం మంత్రి ముఖ్య యింతవరకు పార్లమెంటు శ్రీ శ్రీకంఠన్ నాయర్ తదితర కేరళ పార్లమెంటు సభ్యులు ప్రశ్నించారు.

"దూషించడమే ప్రతిపక్ష సభ్యుల సంస్కృతి, అంటూ శ్రీ చావన్ చేసిన వ్యాఖ్యను ఉపసంహరించుకోవాలని శ్రీ జ్యోతిర్మయిబసు డిమాండ్ చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చర్చలో జోక్యం కల్పించుకుంటూ, తాను పోలీసు చర్యలను ఖండించినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు సత్యం కావని అన్నారు. పోలీసులవల్ల మాకు ఇబ్బంది కల్గినందుకు చింతిస్తున్నాను అని మాత్రమే తాను శ్రీ ఎ. కె. గోపాలన్‌తో అన్నానని ఆమె చెప్పారు.

వార్తా పత్రికలలో వచ్చే వార్తలను ఖండించే ఆచారం తనకు లేదని, అలా చేయవలసివస్తే మొత్తం కాలాన్ని అందుకే వినియోగించవలసి వస్తుందని అన్నారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ శివాజీరావు దేశ్‌ముఖ్ మాట్లాడుతూ, ప్రధాని గృహ నిర్బంధంలో వుంచే దృష్టితోనే కేరళ పార్లమెంటు సభ్యులు, ప్రధాని ఇంటి ఎదుట ప్రదర్శన జరిపారని, కనుక వారిపై చర్య తీసుకోవాలని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా మాట్లాడుతూ దురదృష్టకరమైన ఆ సంఘటనను, (పోలీసుల దుర్వ్యవహారాన్ని ఖండించటం) మాత్రమే పెద్దమనిషి ప్రత్యేకించి మా మనిషి అన్నారు. హోంమంత్రి ఆనాటి ఆక్రమిత పరిస్థితి స్వయంగా చూడలేదని తాను భావిస్తున్నాననన్నారు.

పార్లమెంటు సభ్యులు ఆకస్మికంగా నిరసనగా వుండగా, పోలీసులు దురుసుగా ప్రవర్తించడం మానుకొని వారి నెందుకు అరెస్టు చేయలేదు అని ఆయన ప్రశ్నించారు.

పోలీసులు పార్లమెంటు సభ్యులపై చేయి చేసుకొని, రోడ్డుమీదకు నెట్టివేస్తూ సభ్యులను అవమాన పరచారని అన్నారు.

హోం మంత్రి శ్రీ చావన్ మాట్లాడుతూ ఎవరినైనా పోలీసులు ఉద్దేశపూర్వకంగా అవమానకరంగా ప్రవర్తించలేదని అన్నారు. ప్రధాని ఇంటిముందు ఒక సాయుధ పికెట్ చేయ తలపెడితే, పోలీసులు ఏం చేస్తారు అంటారు? ఆ సాయుధ చర్యను అరికట్టడం మరి పోలీసులు చర్యగైకొనటం వారి విధ్యుక్తధర్మం. అలాగే పార్లమెంటు సభ్యులు పికెట్ చేయటంతో పోలీసులు చేరారు. వారితో కొన్ని అంత్యకర వ్యాఖ్యలు వ్యక్తమయినాయి అని ఆయన అన్నారు.

కేరళ విద్యామంత్రి కాము పై దాడి

తిరువనంతపురం, ఆగస్టు 7

నేటి సాయంత్రం ఉత్తరంగా వున్న ఐదవ వర్గ కొంత మంది విద్యార్థి ప్రదర్శనకారులు (రాష్ట్ర) విద్యామంత్రి శ్రీ సి. హెచ్. మహమ్మద్ కోయా ప్రయాణిస్తున్న కారుపై [illegible] ఒక రాయి తగిలినట్లు తెలుస్తున్నది. శ్రీ కోయాకో, కారులోని వారికో [illegible] ఒక వ్యక్తి గాయపడ్డట్టు తెలియవచ్చింది. ఈ సంఘటన వివరాలు యింకా అందలేదు.

* * *

[illegible] సభ్యులు అధ్యక్షులో కాంగ్రెసుకు రాజీనామా యిచ్చారని వచ్చే జరపు [illegible] చావన్ తరిగి ప్రధానిగా ఎన్నిక అవుతారని బొంబాయి పత్రిక వ్రాసింది.

చావన్ మంత్రివర్గంలో ఆర్థికమంత్రిగా ఉండిన ఎస్. కె. పాటిల్ ఓకే [illegible] హోం మంత్రిగా వుంటారని, యస్. ఎస్. ఎ. చెందిన సభ్యుడొకరు విదేశాంగ మంత్రిగా వుంటారని ఆ పత్రిక వ్రాసింది.

* * *

పశ్చిమ జర్మనీలో జరిగిన హర్తాళంపులో ఒక ప్రేక్షకుడు మరణించాడు. 11 మంది గాయపడ్డారు.

పత్రికారంగంపై గుత్తపెట్టుబడుల ప్రభావం

(1వ పేజీ తరువాయి)

ఉర్దూ పత్రికలు ఉన్నాయి.

ఢిల్లీలోని వివిధ రాజకీయ పార్టీలకు 77 పత్రికలు వున్నట్లు ఈ నివేదిక పేర్కొన్నది. కాంగ్రెసుకు 34, కమ్యూనిస్టుపార్టీకి 21 పత్రికలు వున్నాయి.

దిన పత్రికల ప్రచురణలో ఉత్తర ప్రదేశ్‌ది అగ్రస్థానం. ఈ రాష్ట్రం నుండి వెలువడుతున్నన్ని పత్రికలు మరే యితర రాష్ట్రం నుండి వెలువడటంలేదు.

సంఖ్యనుబట్టి దిన పత్రికల ప్రచురణలో మహారాష్ట్రకు ద్వితీయ స్థానం. మధ్య ప్రదేశ్‌కు మూడో స్థానం.

దేశంలోని దిన పత్రికలన్నింటిలో కలకత్తానుంచి వెలువడే ఆనంద బజార్ పత్రికది ప్రథమ స్థానం. ఈ పత్రిక 1 లక్ష 77 వేల 442 కాపీలు అమ్ముడు పోతున్నది. లక్షకు మించి సర్క్యులేషన్ వున్న దిన పత్రికల సంఖ్య 1965 లో 13 వుంటే 1966 లో 14 వుంది.

1965 లో ప్రతి వెయ్యిమందికి 12.9 దినపత్రికల సర్క్యులేషన్ లోవుంటే 1966లో 12.5 పత్రికలే వున్నాయి.

230 దినపత్రికల్లో 3,141 విలేకరులు పనిచేస్తున్నారు. వీరిలో 76 మంది విదేశాల్లో వున్నారు.

274 వార్తాపత్రికల్లో ఎడిటింగ్, వగైరా పనులు చూసే పాత్రికేయులు 2,817 మంది వున్నారు.

ఎడిటింగ్, వగైరా వార్తాపత్రికల పని చేసే పాత్రికేయుల్లో మహిళల సంఖ్య కేవలం 22 మాత్రమే.

దేశంలోని అన్ని పత్రికల కంటే పురాతనమైన దినపత్రిక "బొంబాయి సమాచార్" అనే గుజరాతీ భాషలో ప్రచురితమవుతున్నది. 1822 లో ఈ పత్రిక ప్రచురణ ప్రారంభం అయ్యింది.

దినపత్రికల ఆదాయం గురించి నివేదిక యిలా తెలిపింది.

266 దిన పత్రికల ఆదాయం గురించి పరిశీలన చేయగా 35 దినపత్రికలకు వచ్చే ఆదాయంలో 25 శాతం కంటే ఎక్కువ వాణిజ్య ప్రకటనల ద్వారా వస్తున్నది.

125 పత్రికలకు వాణిజ్య ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం మొత్తం ఆయా పత్రికల ఆదాయంలో 25 నుండి 41 శాతం వరకు వుంది. 85 పత్రికలకు 50 నుండి 75 శాతం ఆదాయం వాణిజ్య ప్రకటనల ద్వారా వస్తుంటే 21 పత్రికలకు 75 శాతం కంటె ఎక్కువ వస్తున్నది.

దిన పత్రికలు, వార పత్రికలు ఇతర పత్రికలు అన్నింటిని చూస్తే దేశంలో గత 10 సంవత్సరాల్లో పత్రికల సర్క్యులేషన్ రెట్టింపు పెరిగింది.

గత ఏడేండ్లలో దిన పత్రికల సంఖ్య 42 శాతం పెరిగింది. మొత్తం పత్రికలసంఖ్య కూడా ఇదే విధంగా పెరిగింది.

జాయింట్ స్టాక్ కంపెనీలు ప్రచురించే పత్రికల సర్క్యులేషన్ మొత్తం పత్రికల సర్క్యులేషన్‌లో అత్యధిక శాతంగా వుంది.

1961 లో పత్రికలసంఖ్య 6,823 అయితే 1966 లో 8,641 పత్రికలు వున్నాయి.

దిన పత్రికల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతోంది. 1966 లో 600 దిన పత్రికలు ప్రచురిత మయ్యాయి. వార్తా పత్రికలు, పక్ష పత్రికలు వగైరాలు 10177 వున్నాయి.

హిందీలో అన్ని భాషల్లోకంటే ఎక్కువ పత్రికలు (1931) ప్రచురించబడినాయి. ఇంగ్లీషులో 1843, ఉర్దూలో 783 ప్రచురితమయినవి.

సర్క్యులేషన్ దృష్ట్యా మాత్రం ఇంగ్లీషుదే అగ్రస్థానం.

15 ప్రధాన భాషలతోపాటు, మరో 31 ఇతర భాషల్లో కూడా మన దేశంలో పత్రికలు వెలువడుతున్నాయి.

ఢిల్లీ నుంచి అన్ని నగరాలలో కంటే ఎక్కువ పత్రికలు వెలువడుతున్నాయి. ఢిల్లీలో ప్రచురిత మయ్యే పత్రికలసంఖ్య 332 తర్వాత బొంబాయి, కలకత్తా, మద్రాసులు వరుసగా వస్తాయి.

భారత విమాన సంస్థకు 3.49 కోట్లు నష్టం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూపాయి విలువ తగ్గింపు ఫలితం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత విమాన సంస్థకు రు 3.49 కోట్ల రూపాయల నష్టం రావచ్చునని భావిస్తున్నారు.

నేడు రాజ్యసభలో ప్రవేశపెట్టిన 1967-68 సంవత్సరపు భారత విమాన సంస్థ బడ్జెటు అంచనాలద్వారా ఈ విషయం తెలుస్తున్నది.

భారత విమాన సంస్థకు 1965-66 సంవత్సరంలో 32 లక్షల ఆదాయం వచ్చింది. అయితే 1966-67 సంవత్సరంలో 4.80 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. అసలు 1.34 కోట్ల రూపాయలు లాభం రావాలని అంచనా వేశారు.

ప్రభుత్వం రూపాయి విలువ తగ్గించిన ఫలితంగా, కొన్ని విమానం నాశనం అయిన కారణంగా, వేతనాలు బిల్లు అధికం అయినందువల్ల యీ నష్టం వచ్చిందట.

1967-68 సంవత్సరానికి 5 కోట్ల రూపాయలు లాభించవచ్చునని అంచనా వేశారు. 1966-67లో సవరించిన అంచనాల ప్రకారం 3.87 కోట్ల రూపాయల లాభం వచ్చిందని అంచనా వేశారు.

విజయవాడ హోటల్ కార్మికునికి రు 402ల గ్రాట్యుటీ

విజయవాడ, ఆగస్టు 7

విజయవాడలోని శ్రీ లక్ష్మీ విలాస మోడరన్ కేఫ్ వారినుండి తొలగించిన హోటలు వర్కర్సు యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ వి. రాజన్‌కు యజమాని ఈ నెల 4 వ తేదీన రు 402.68 పైసలు గ్రాట్యూటీ చెల్లించారు.

లేబరు ఆఫీసరు సమక్షంలో ఉభయ పక్షాల వారి సంప్రదింపులకు అంగీకరించిన ఫలితంగా ఈ గ్రాట్యూటీ లభించింది.

హోటల్ యజమాని శ్రీ హెచ్. టి. వాసుదేవరావు, యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ వి. రాజన్‌ను అక్రమంగా పని నుండి తొలగించినందుకు హోటల్ ఎదుట కార్మికులు అనేక ప్రదర్శనలు జరిపిన విషయం పాఠకులకు విదితమే. (వి. వి.)

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన షరతులపై మా [illegible] మొదలైన వాటికి ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను.

ఉచిత కేటలాగుకు వ్రాయండి.

SARITA & Co.,
108/C Sitaram Podar Marg,
Bombay-2

EDUCATIONAL

"Account Test (Andhra Pradesh for: Executive Officers; Subordinate Officers Parts I, II, P. W. D., Headmasters; Deputy Inspectors, Test & Zilla Parishad Account Test. Postal Tution offered. Prospectus Free. Apply to:

Account Test Institute,
Egmore, Madras-8,

మార్కాపురం మునిసిపాలిటి
(కర్నూలు జిల్లా)

నోటీసు

1967-68 సంవత్సరమునకు అనగా 1-9-67 నుండి 31-3-68 వరకు మున్సిపల్ దిన కూరగాయల మార్కెటులో పీజు వసూలు చేసుకొను హక్కును 21-8-67 వ తేదీ 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు మున్సిపల్ ఆఫీసులో సెక్రటరీగారికిగాని వారి అధికారము పొందినవారికిగాని తీసుకొనబడి అదేరోజు 4.30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

1967-68 వేలము నోటీసులోని షరతులకు లోబడి టెండర్లు పెట్టుకొనవలెను. షరతులు మొదలగునవి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం.) యస్. యమ్. అహ్మద్
సెక్రటరి
మార్కాపురం, 5.8.67

నాగార్జునసాగర్ సిమెంట్ చీకటి మార్కెట్‌కు తరలింపు

ఇంజనీరు అధికారుల మద్దతు : శాసనసభకు సమర్పించబడిన నివేదికలో వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 7

నాగార్జునసాగర్ నిర్మాణానికి నిర్దేశించబడ్డ సిమెంటు పెద్ద మొత్తాలు చీకటి బజారు అమ్మకాలకి కొందరు అధికారుల మద్దతుపై విజయవాడ, మిగిలిన పొరుగు ప్రదేశాలకు అక్రమ రవాణా చేయబడుతోందనే విషయం విజిలెన్సు పోలీసు రిపోర్టు వల్ల వెల్లడైంది.

నిఘా సంఘం ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు జరిపి ఈ విషయం బయటపెట్టారు.

అవినీతి నిరోధక సంఘం వారు ఈ విషయంతో సంబంధమున్న అధికారులను గురించి విచారణ చేస్తున్నారు.

శాసనసభ ముందు మార్చి 3 న ఆంధ్రప్రదేశ్ విజిలెన్సు సంఘం తన రిపోర్టును పెట్టింది.

ఇది ఈ సంవత్సరంలో తన రెండవ రిపోర్టు అని వారు తెలియజేశారు.

నిర్మాణానికి కావలసిన వస్తువుల కొనుగోలు విషయంలో కూడా అనేకమైన అక్రమాలు జరిగాయి. అన్నీ [illegible] అందులో అధికారులు ముఖ్యపాత్ర వహిస్తున్నారని రిపోర్టులో నిఘా సంఘం పేర్కొన్నారు.

అక్రమపు లైసెన్సులు పొందేందుకు దాదాపు 45 మంది మధ్యవర్తులు పని చేస్తున్నారని ఆ రిపోర్టులో పేర్కొన్నారు.

220 మంది గెజిటెడ్ ఆఫీసర్లపైనా, 201 మంది నాన్‌గెజిటెడ్ ఆఫీసర్లపైనా, 54 మంది ఇతరులపైనా వచ్చిన ఫిర్యాదులను తాము విచారించామని నిఘా సంఘం రిపోర్టులో తెలియజేశారు.

టెలిఫోన్ పరికరాల ఉత్పత్తికి మరో యూనిట్

కేంద్రమంత్రి వెల్లడి

బెంగుళూరు, ఆగస్టు 6

టెలికమ్యూనికేషన్ల ఫాక్టరీ డిమాండ్ అధికమవుతున్న దృష్ట్యా బెంగుళూరు ప్రభుత్వ యాజమాన్య సంస్థ టెలిఫోన్ పరికరాల పరిశ్రమ తన రెండవ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నది. అయితే యింకా స్థలం నిర్ణయించలేదని, కేంద్ర కమ్యూనికేషన్లు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ గుజ్రాల్ నేడిక్కడ చెప్పారు.

బెంగుళూరులోని ఐ. టి. ఐ. గరిష్ఠ ఉత్పత్తి సాధిస్తున్నదని అన్నారు.

పెద్ద పెద్ద నగరాలలో పల్లెలలో పి. సి. ఓ లు ఏర్పాటు చేసేందుకు టెలిఫోన్ సామాగ్రి కొరత ఒక విధంగా సమస్యగా వున్నదని ఆయన అన్నారు.

ఒక నగరంలోవున్న మొత్తం టెలిఫోన్ల సంఖ్యలో 3 శాతం పి. సి. వో లను కలిపి వేయాలని అన్నారు.

ఈ సంవత్సరాంతానికి 200 ఎక్స్చేంజి లైన్లు వేయాలని సంకల్పించామని అన్నారు.

రెండు సంవత్సరాల క్రితం 100 వున్నాయని అన్నారు.

'పరిశ్రమల ఉత్పత్తి శక్తినిపూర్తిగా వినియోగించాలి'

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో పలువురి సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 6

పారిశ్రామికరంగంలో ఆర్థికమాంద్యాన్ని అరికట్టడానికి దిగుమతులపై ఆంక్షలు సడలించాలని, పరిశ్రమల శక్తి సామర్థ్యాలను పూర్తిగా వినియోగించు కోవాలని నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో పలువురు సూచించారు.

నాటి కేంద్రమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ మాట్లాడుతూ దేశం కొత్త రకమైన మాంద్యాన్ని ఎదుర్కొంటున్నదని, వస్తువులకు డిమాండ్ లేకపోయినా ధరలు పెరుగుతున్నాయన్నారు.

శ్రీ యస్. ఆర్ దామని (మహారాష్ట్ర), మాట్లాడుతూ, గత 2 సంవత్సరాలలో పంటలు దెబ్బతిన్న ఫలితంగా ధరలు పెరిగాయని, జీవనవ్యయం పెరిగిందని, కొనుగోలు శక్తి తగ్గిపోయిందన్నారు. పారిశ్రామిక మాంద్యానికి ఇదికూడా కారణమన్నారు. ప్రభుత్వం రుణాలపై ఆంక్షలు విధించటం పరిశ్రమల పెరుగుదలకు ప్రతిబంధకమవుతుందన్నారు.

అనేక పరిశ్రమలు శక్తిమేరకు పని చేయటంలేదన్నారు. ఇది పారిశ్రామిక రంగంలో ఆర్థిక మాంద్యానికి ప్రధాన కారణమని శ్రీ దామని చెప్పారు. కేవలం 50 శాతం శక్తిమాత్రమే వినియోగించబడుతున్నదన్నారు.

దేశంలో ఉత్పత్తి అయిన వస్తువులను డిమాండ్ పెరిగేటట్లు చేయుటకు విదేశీ దిగుమతులను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

మాంద్యం కేవలం ఆర్థిక సమస్యేకాదని, దానిలో మానవ సంబంధమైన సమస్యలు కూడా యిమిడి వున్నాయనీ, కాబట్టి దీనిని ఆర్థిక, రాజకీయదృష్టితో చూడాలని శ్రీ కె. కె. [illegible] (బెంగాల్) చెప్పారు.

అధిక ధరలు, అధికపన్నుల కారణంగా ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గినదనీ, తత్ఫలితంగా పారిశ్రామిక రంగంలో మాంద్యం యేర్పడిందని శ్రీ హిమ్మత్‌సింగ్ (బీహార్) చెప్పారు.

కొనుగోలుశక్తి కొరవడటం అనేది తాత్కాలిక దశ అనీ, ఆర్థిక విధానం సక్రమంగా వుంటే అది పరిశ్రమకు సహాయపడగలదని శ్రీ సి. హెచ్. రణవీర్ సింగ్ (హరియానా) అన్నారు.

మైసూర్ శాసన సభలో విపరీతమైన గందరగోళం

సభ నిరవధికంగా వాయిదా

బెంగుళూరు, ఆగస్టు 6

మైసూర్ రాష్ట్ర శాసనసభలో ఈ రోజు యిదివరకెన్నడూ జరగనంత గందరగోళం జరిగింది.

గందరగోళ వాతావరణంలో అంతటా ఆందోళన కలిగింది. ప్రతిపక్షం రెండుసార్లు వాకౌట్ చేసింది. ఆఖరికి సభ నిరవధికంగా వాయిదా పడింది. శాసనసభ చరిత్రలో యెన్నడూ రానన్ని పాయింట్ ఆఫ్ ఆర్డర్లు వచ్చాయి. ఒక దశలో యస్. యస్. పి. సభ్యున్ని స్పీకర్ సభనుండి వెళ్ళిపోవలసిందిగా ఆదేశించారు.

మంత్రివర్గంపై తన అవిశ్వాస తీర్మానాన్ని అంగీకరించవలసిందని ప్రతిపక్ష నాయకుడు అడిగారు. స్పీకర్ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి అంగీకరించవలసిందిగా మరో సభ్యుడు అడిగారు.

సభముందున్న కార్యక్రమం పూర్తి అయితే తప్ప అవిశ్వాస తీర్మానాలను అంగీకరించనని స్పీకర్ శ్రీ వైకుంఠ బాళిగా ప్రకటించారు. సభాకార్యక్రమం జరగకుండానే సభ వాయిదా పడిపోయింది.

ఒక దశలో స్పీకర్ మంత్రుల జీతాల బిల్లును ఓటింగ్‌కు పెట్టారు. ప్రతిపక్ష సభ్యులందరూ లేచి బిల్లుపై ఓటింగ్ తీసుకోకూడదనీ, బిల్లుపై సవరణలు ఏమీ ప్రవేశపెట్టలేదని అన్నారు.

మంత్రుల జీతాల బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు పంపాలన్న వాయిదా తీర్మానాన్ని యీ బిల్లుపై చర్చ వాయిదా వేయాలన్న తీర్మానాన్ని సభలో తిరస్కరించింది.

బిల్లు చర్చకు తగినంత సమయం కేటాయించలేదని పాలకపార్టీ విధానానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం వాకౌటు చేసిన తర్వాత సభ బిల్లును ఆమోదించింది.

"సిగ్గు సిగ్గు" నినాదాలతో విపరీతమైన గందరగోళం మధ్య ప్రతిపక్షం వాకౌట్ చేసింది.

అంతకుముందు ఉదయంకూడా యిలాగే జరిగింది.

ఇజ్రాయిల్ దురాక్రమణకు పాలస్తీనా సమావేశం నిరసన

గాజా, ఆగస్టు 6

ఇక్కడ నేడు జరిగిన పాలస్తీనా సమావేశం అరబ్‌దేశాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడిని నిరసిస్తూ తీర్మానం చేసింది.

అరబ్ [illegible] ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి ఈ సమావేశం [illegible] చేసింది.

అరబ్-ఇజ్రాయిల్ పోరాట సమయంలో భారత ప్రభుత్వ విధానాన్ని ఈ సమావేశం ప్రశంసించింది. ప్రపంచ ప్రజానీకం న్యాయమైన అరబ్ ప్రజల హక్కులను సమర్థించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఇజ్రాయిల్‌ను దురాక్రమణదారుగా ప్రకటించాలని అరబ్ భూభాగాలనుండి దాని సైన్యాలను వెంటనే ఉపసంహరించాలని ఈ తీర్మానంలో కోరారు.

నైజీరియా సైన్యాధికారి మృతి

లాగోస్, ఆగస్టు 7

నైజీరియా సైన్యాధికారి కల్నల్ జోసెఫ్ అకహాన్ నిన్న రాత్రి ఒక హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారని ప్రభుత్వం చేసిన ప్రకటనవల్ల తెలుస్తోంది.

మాకుర్ది, ఒగోజా లలో యుద్ధం జరుగుతోన్న ప్రాంతాలను సందర్శించటానికి అకహాన్ వెళ్ళారు. మధ్యలో హెలికాప్టర్ ఇంజను పనిచేయకపోవటంమూలంగా ఆయన మరణించారు. హెలికాప్టర్‌లోని పైలట్, సహాయక పైలట్‌కూడా మరణించారు.

పాట్నాలో కొట్లాట ; ఇద్దరు పోలీసులకు గాయాలు

పాట్నా, ఆగస్టు 6

పాట్నా రైల్వే జంక్షన్‌వద్ద రాష్ట్రరవాణా కార్మికులకు, ఒకమూకకు జరిగిన చిన్న కొట్లాటలో పోలీసులపై ఆ మూక రాళ్ళు రువ్వటంమూలంగా, ఒక పోలీసు అధికారి, ఇద్దరు కానిస్టేబుళ్ళు గాయపడ్డారు. పోలీసులు లాఠీ చార్జి జరిపి మూకను చెదరగొట్టారు. ఒక వ్యక్తిని నిర్బంధించారు.

హర్యానా ప్రభుత్వానికి జనసంఘ్ మద్దతు కొనసాగింపు

రోహతక్, ఆగస్టు 7

హర్యానా సంయుక్త ఫ్రంట్ మంత్రివర్గానికి తమ పార్టీతోడ్పాటు కొనసాగుతుందని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ బలరాజ్ మధోక్ నేడిక్కడ ప్రకటించారు.

హర్యానా శాసనసభలో 14 మంది జనసంఘ్ సభ్యులున్నారు. వారి గ్రూపు సంయుక్త ఫ్రంట్‌లో వుంది.

రావు ప్రభుత్వం పని సక్రమంగా ప్రజానీకను తగినంతగా అనుకూలపడవలేకపోయింది. ప్రభుత్వం పని విధానాన్ని యింకా చాలా మెరుగుపరచవలసివుంది. రావు బీరేంద్రసింగ్ మంత్రివర్గాన్ని కూల్చివేసేందుకు ప్రయత్నించటం అంటే ప్రజలకు ద్రోహం చేయటమన్నమాటే అని శ్రీ మధోక్ అన్నారు.

లాభదాయకం అధునాతనం అయిన చిన్నతరహా పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి

కొద్ది పెట్టుబడితో [illegible] పరిశ్రమను ప్రారంభించదలచుకున్నవారు 'ఆధునాతన చిన్న పరిశ్రమలు' అన్న తెలుగు గ్రంథాన్ని [illegible] లాభదాయకమైన అనేక పరిశ్రమలు, [illegible] 160 పుటలు, 350 బొమ్మలు, సిల్కు బైండు. వెల రు. 15.50 తపాలాఖర్చు రు. 2.00. ఇతర భాషలు: ఇంగ్లీషు, మరాఠీ రు. 15.50. హిందీ రు. 16.00, గుజరాతి, మలయాళం, తమిళం, కన్నడం రు. 13.00

COTTAGE INDUSTRY (VN-35) P. B. 1252 Behind Recruiting office, Near Red Fort, Jamuna Road, DELHI-6. Telephone 262835

సోవియట్ సాహిత్యం

[అక్టోబరు విప్లవానికి సంబంధించినది]

నా విశ్వవిద్యాలయాలు	మా. గోర్కీ	169 పే	1.70
కాకలుతీరిన యోధుడు	ఓస్ట్రోవస్కీ	724 పే	8.50
పీడ్లు మన్నేరు	షోలకోవ్	495 పే	6.00
జీవన సమరం	పొలెవాయ్	340 పే	4.50

పోస్టేజీ అదనం

ప్రచురణ:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడ్ - విజయవాడ

విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజారు - హైదరాబాద్

ADMARK

పాక్‌కు 55 కోట్ల డాలర్ల విదేశీమారకం

డాం నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ సహాయం

రావల్పిండి, ఆగస్టు 6

రావల్పిండికి ఈశాన్యంగా 69 మైళ్ళలో తర్బేలా వద్ద సింధునదిపై డాం నిర్మించడానికి ప్రపంచ బ్యాంక్, పాకిస్తాన్ సహాయక సంఘ సభ్య దేశాలు 550000000 డాలర్లు యిస్తాయని పాకిస్తాన్‌కు వాగ్దానం చేశాయి.

ఈ విషయం నేడిక్కడ ప్రకటించారు. ప్రణాళికా సంఘ కార్యదర్శి నిన్నిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఈ పథకానికి అవసరం రు. 610000000 డాలర్ల విదేశీ మారకద్రవ్యం అయితే దాని కంటె ఎక్కువగా విదేశీ మారకం లభిస్తున్నది.

ఈ డాం పొడవు 4000 అడుగులు. వెడల్పు 485 అడుగులు ఎత్తు వుంటుంది.

పని వచ్చే సంవత్సరం ప్రారంభం అవుతుందని భావిస్తున్నారు. 1970 నాటికి పూర్తి అవుతుంది.

పొదిలి ఎం.ఎల్.ఎ. తమ్ముడి ఆధ్వర్యాన దౌర్జన్యకాండ

నిరోధించాలని తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. కాశిరెడ్డి డిమాండ్

పొదిలి, ఆగస్టు 7

పొదిలి కాంగ్రెసు శాసనసభ్యుని సోదరునిముఠా పొదిలిలో కొనసాగిస్తున్న అక్రమ, అరాజక దౌర్జన్యకాండను ఖండిస్తూ, ఈ ముఠా దౌర్జన్యకాండను నిరోధించి వారిపై తగిన చర్యలు గైకొనవలసినదిగా కోరుతూ తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. కాశిరెడ్డి ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

జూలై 23 వ తేదీన రాత్రి సుమారు 8½ గంటల ప్రాంతములో శ్రీ రామా టూరింగ్ టాకీసులో బుకింగ్‌వద్ద కాటూరివారిపాలెం గ్రామ కాపురస్థులు కాటూరి వెంకటసుబ్బయ్య (కంట్రాక్టరు) వెంకటస్వామి కలసి టిక్కెట్లు తీసుకొని లోపలికివచ్చి, బుకింగ్‌వద్దకుపోయి బుకింగ్ గుమాస్తా అయినటువంటి శ్రీ టి. ఎల్. కృష్ణమూర్తిని మేము 5 టిక్కెట్లకు డబ్బులిస్తే మూడు టిక్కెట్లు యిచ్చి నాకు కొరవ రెండు టిక్కెట్లు యివ్వవలసినదని అడిగినారు. "గుమస్తా మీరు 3 టిక్కెట్లకు మాత్రమే డబ్బులు యిచ్చినారని అన్నారు. వారు వెంటనే గుమస్తా చొక్కా పట్టుకొని బయటికి లాగి కొట్టబోయినారు. అంతలో ఇంజను డ్రైవరు వచ్చి వారిని ఏమిటని విషయము అడిగినారు. అంతట సినిమా మేనేజరు అగు వి. సి. హెచ్. సుబ్బయ్య వచ్చి వారిని జరిగిన విషయము అడిగినారు. అంతట వారు పై విషయము అన్ని చెప్పినారు." మీరు ఎందుకు తప్పు పడినారు. నన్ను అడిగినట్లయితే నేను సమాధానము చెప్పేవాడను" అని వారికి నచ్చచెప్పి ఈ విషయం ఏమీ "మీరు మనస్సులో పెట్టుకోవద్దు" అని బ్రతిమిలాడి సినిమాలోపలికి పంపినారు.

కర్రలతో దాడి

21.7.67 రాత్రి సుమారు గం. 9-30 ల ప్రాంతములో పొదిలి కాంగ్రెస్‌శాసనసభ్యుడు శ్రీ కాటూరి నారాయణస్వామి తమ్ముడు (1) శ్రీ కాటూరి చిన్న నారాయణస్వామి (2) కందుకూరి చిన్నకోటయ్య (3) కాటూరి వెంకటసుబ్బయ్య నాయకత్వములో సుమారు 100 మంది కర్రలు తీసుకొని తే 23.7.67 రాత్రి జరిగిన ఘటనలఆధారముతో, సినిమా వర్కర్లను జనరల్ ఎలక్షన్లలో వారిని వ్యతిరేకించినారనే క్రోధముతో వారిని కొట్టుటకు సినిమా హాలుమీద దాడి చేయుటకు కాటూరివారిపాలెం నుండి వచ్చినారు. మెయిన్ గేటుకీపరు అయినటువంటి శ్రీ అంకిత వెంకటస్వామిని కర్రతో తలమీద బలముగా కొట్టినారు. ఆ సమయములో శ్రీ దాసరి [illegible] అడ్డమురాగా అతనిని తలమీద కర్రతోటి బలముగా కొట్టగా తలపగిలినది. [illegible] దౌర్జన్యపట్టు కొని [illegible] సుమారు 138-0-0 రూపాయలు తీసుకొని పోయినారు. ఈ విషయము పోలీసువారికి తెలియజేయడమైనది.

అప్పుడు పోలీసువారు బందోబస్తుతోవచ్చినారు. శాసనసభ్యుని బృందము కొనసాగిస్తున్న దౌర్జన్యాల వల్ల గ్రామ ప్రజలు చాలా ఆందోళనచెందుతున్నారు.

జరిగిన వాస్తవాలిలా వుండగా శ్రీయుతులు కాటూరి చిన్నారాయణస్వామి, కాటూరి వెంకటసుబ్బయ్య మొదలగువారు సినిమా వర్కర్లపై, ఎదిరించినవారిపై కేసులు బనాయించటానికి పోలీసు రిపోర్టుచేసి వారిపై వత్తిడి చేస్తున్నట్లు తెలియుచున్నది.

ఎన్నికల తర్వాత యీ ముఠా పేదల ఇంటిపై దాడి చేయటం, పంచాయతీ ఎన్నికలు జరుగుతుంటాయనే పొదిలి 9 వ వార్డు సభ్యుని ఎన్నుకున్నట్లుగా చేయటం, సినిమాహాలుపై దాడిచేయటం [illegible] ఇవన్నీ మాత్రమే వీరి దౌర్జన్య కాండ బాగా అర్థమవుతుంది. వీటిని అదుపులో పెట్టడానికి తక్షణం పూనుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

మంగళగిరి టి. బి. ఆస్పత్రి అధికారుల వైఖరికి నిరసన

మంగళగిరి, ఆగస్టు 6

మంగళగిరి టి. బి. ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రదర్శిస్తున్న కార్మిక వ్యతిరేక వైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గుంటూరుజిల్లా శాఖ ఆస్పత్రి ఎదుట శాంతియుత ప్రదర్శన జరుపుతామని నోటీసు ఇచ్చింది.

ఆ నోటీసు మేరకు నేడు జిల్లానుండి గౌరవ ప్రతినిధులు మంగళగిరి ఆస్పత్రి వద్ద శాంతియుత ప్రదర్శనకు ప్రయత్నించారు. ఆస్పత్రి అధికారులు పోలీసుల సహాయంతో వారిని ఆటంకపరిచారు.

నిన్నటి ప్రదర్శనను [illegible] వైఖరికి నిరసనగా నిరాహారదీక్ష ప్రారంభించనున్నామని ప్రకటించారు.

ఎం. ఏ. డిగ్రీ పరీక్షా ఫలితములు

వాల్తేరు, ఆగస్టు 6

1967 ఏప్రిల్-మే మాసాలలో జరిగిన ఆంధ్రా యూనివర్శిటీ ఎం. ఏ. డిగ్రీ పరీక్ష ఫలితములు.

బ్రాంచి VIII ఇంగ్లీషులాంగ్వేజి & లిటరేచర్ ప్రీవియస్

ఉత్తీర్ణులు: 311 నుండి 17 11 నుండి 35 35-ఏ నుండి 41 42 నుండి 45 47 నుండి 52 54 55 53 51.

332 నుండి 533 నెంబర్ల ఫలితములు తరువాత ప్రకటించబడును.

ఒంగోలులో [illegible] గుమస్తాల సంఘం [illegible] రు. 111 లు బహూకరించారు.

విజయవాడలో కొత్త సిటీ బస్సులు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 7

విజయవాడ పట్టణంలో కొత్త రూట్లలో 13 సిటీ బస్సులకు పక్కా పర్మిట్లు యివ్వడానికి నిర్ణయించారని, అందుకై దరఖాస్తులు పిలువబడ్డాయని సిటీబస్సు ప్రయాణీకుల సంఘం అధ్యక్షులు శ్రీ పొన్నం వీరరాఘవయ్య తెలియజేశారు.

సత్యనారాయణపురం రైల్వేకాలనీనుంచి రైల్వేఆస్పత్రి, గాంధీనగర్ మార్కెట్లు మీదుగా లాడేపల్లివరకు 2 సిటీబస్సులు నడపడానికి దరఖాస్తులను పిలిచారని ఆయన చెప్పారు. ఈ రూటు మంజూరు కాకుండా ఉండటానికి శ్రీ చెన్నుపాటి కృష్ణమూర్తి (బుజ్జాయి) నే ప్రయత్నించారని, ఆ ప్రయత్నాలను తొలగించడానికి తాము తగు ప్రయత్నాలు చేశామని ఆయన అన్నారు.

ప్రస్తుతం పోరంకివరకు నడుస్తున్న నెం. 7 సిటీబస్సును పెనమలూరు వరకు నేటి నుంచి పొడిగించారని ఆయన చెప్పారు.

3 వ నెంబరు సిటీ బస్సు రూటును ముత్యాలంపాడు వరకు పొడిగించాల్సి అవసరము ఉంది. అందుకై సంతకాల సేకరణ చేయాలని ఆయన తెలిపారు.

నెం. 5 సిటీబస్సు రూటులో అదనంగా 2 బస్సులను మంజూరు చేస్తారని అన్నారు.

13 సిటీబస్సులకు పక్కా పర్మిట్లు రానున్న సందర్భంగా తాత్కాలిక పర్మిట్లతో పాతరూట్లలో నడుస్తున్న 22 బస్సులను నిలుపుదల చేయుటకు కొందరు యజమానులు ప్రయత్నిస్తున్నారని, తాత్కాలిక బస్సులు నిలుపుదల కాకుండా చూడటమే గాకుండా, వాటికి కూడ పక్కా పర్మిట్లు యిచ్చేందుకు కృషి చేయాలని ఆయన చెప్పారు.

1947 లో మంజూరు చేసిన సిటీబస్సులు తప్ప కొత్త బస్సులు లేవు. ఆనాడు మున్సిపల్ సరిహద్దుల వైశాల్యం 9.1 చదరపు మైళ్ళు ప్రస్తుతం 11.25 చదరపు మైళ్ళు. మున్సిపల్ బృహత్ ప్రణాళిక ప్రకారం పట్టణంలోని ప్రజల సౌకర్యార్థం 4 వేలయిండ్లను అదనంగా నిర్మించాల్సి వున్నది. అప్పుడు మున్సిపల్ సరిహద్దుల వైశాల్యం 35 చ.మైళ్ళు ఉంటుంది. సరిహద్దు దాటి 50 చ.మైళ్ళవరకు వ్యాపించే అవకాశం ఉన్నదని, అందుచేత అదనపు సిటీ బస్సుల ఆవశ్యకత యెంతైనా ఉన్నదని శ్రీ రాఘవయ్య తెలిపారు.

జీపు దొంగతనానికి బాలుని యత్నం

హైదరాబాదు, ఆగస్టు 7

ఇక్కడి బేగంపేట విమానాశ్రయం వద్ద శివశంకర్ అనే 15 సంవత్సరాల బాలుడు ఒక [illegible] విమాన శాఖకు చెందిన ఒక జీపును దొంగిలించబోయాడు. అయితే ఆ బాలునికి జీపు నడపటం సరిగా చేతకాక పోవటంవల్ల కొంతదూరంలో ఆగివున్న బి. ఏ. సి.వారి ఫోకర్ విమానంతో ఢీకొట్టించాడు.

టెండరు నోటీసు

తూర్పు గోదావరిజిల్లా పందలపాక గ్రామ పంచాయతీకి చెందిన యీ దిగువ మంజూరైన పనులు చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు ది 22-8-67 తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటల వరకు పంచాయతీ ఆఫీసులో కార్యనిర్వాహణాధికారిచే తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4½ గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. పూర్తి వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరం	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన ధరావత్తు
1.	తిమ్మిగుంట పాయఖానాకు రివెట్మెంట్ చేయుట	రు. 700/-	రు 35/-
2.	Z. P. రోడ్డునుండి మల్లిపూడివారి వీధి చివరవరకు గ్రావెలు మెటలురోడ్డు పోయుట	రు. 3000/-	రు. 150/-
3.	పి. సాంబమూర్తిగారి ఇంటినుండి వి. నారాయణమూర్తిగారి ఇంటివరకు గ్రావెలు మెటలురోడ్డు పోయుట	రు. 1550/-	రు. 80/-
4.	Z. P. రోడ్డు నుండి ఎమ్. నారన్నగారి నూతి వరకు మెటలురోడ్డు పోయుట	రు. 850/-	రు. 45/-
5.	ఎమ్. నారన్నగారి నూతినుండి మొండికొబ్బరిచెట్టు వరకు మెటలురోడ్డు పోయుట	రు. 1700/-	రు. 85/-
6.	అనపర్తి సుబ్బారావు ఇంటి నుండి సీతాటి రేవు వరకు మెటలురోడ్డు పోయుట	రు. 700/-	రు. 35/-
7.	[illegible] వంతెన నుండి [illegible] వరకు గ్రావెలు రోడ్డు వేయుట	రు. 781/-	రు. 40/-
8.	హరిజన పేటలో పల్లికి [illegible] గ్రావెలు పోయుట	రు. 610/-	రు. 30/-

(సం) డి. సూర్యారావు,
కార్యనిర్వాహణాధికారి.
పందలపాక, 4.8.1967.

ఆమె అందమైనది కదా? అవును!

ఆ అందమంతా ఆఫ్ఘన్ స్నో అందాల సాధనాలతో చేకూర్చబడింది. ఆ సాధనాలు అనేక లక్షల మంది యువతులకు సున్నితమైన సౌందర్యతను ప్రసాదిస్తున్నాయి.

ఆఫ్ఘన్ స్నో - అన్నివిధాల అమోఘమైన ముఖ వర్చస్సు సాధనం
ఆఫ్ఘన్ స్నో - మొటిమలను, మచ్చలను మాపుమాపి చర్మమునకు ప్రత్యేకమైన మెరుపును కలుగజేస్తుంది. 4 సైజుల్లో లభించును.
ఆఫ్ఘన్ ఫేస్‌పౌడరు - లోపములు కనిపించకుండా చక్కగా వుంచే - 4 ఛాయలలో లభించును.
ఆఫ్ఘన్ లిప్‌స్టిక్ - అనేక ఛాయలలో వుండి పెదవులను ప్రకాశవంతముగాను తడిగాను వుంచుతుంది.
ఆఫ్ఘన్ స్నో పౌడరు - [illegible] ప్రకాశవంతమైన రంగు స్నోకు మెరుగులు దిద్దుతుంది.
ఆఫ్ఘన్ క్రీమ్‌కేక్ - పొడిబారిన చర్మానికి [illegible] క్రీమ్ [illegible].

ఆఫ్ఘన్ స్నో అందాల సాధనాలు

ఇ. యస్. పటాన్‌వాలా, బొంబాయి 27 (ఇండియా)



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ [illegible] నాగగోపాలరావు. ప్రధాన సంపాదకులు : ఏటుకూరు బలరామమూర్తి, ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.